జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 16 సంచిక 05 విశాఖపట్నం సోమవారం 28 ఆగష్టు 2023 8 పేజీలు వెల : 5.00



కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.


# చిన్ని పరిశ్రమలకు చేయూత ఏదీ..!



అమరావతి: మనదేశంలో ఎంఎస్ఎంఈ రంగం దాదాపు11 కోట్ల మందికి పైగా ప్రజలకు ఉపాధిని కల్పిస్తోంది. దేశ జీడిపి కి 33 శాతం సహకారం అందిస్తోంది. ఎంఎస్ఎంఈల ఏర్పాటుకు, వర్కింగ్ క్యాపిటల్‌కు రుణ లభ్యత కీలకమైనది. వడ్డీ రాయితీ, స్టాండ్–అప్ ఇండియా స్కీమ్, మైక్రో అండ్ స్మాల్ ఎంటర్‌ప్రైజెస్ కోసం క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ ట్రస్ట్ వంటి పథకాలను కేంద్రం ప్రకటించింది. రుణ సంస్థల నుండి ఎలాంటి ఆస్తి తాకట్టు లేకుండా రుణాన్ని అందిస్తామని చెప్పింది. కానీ ఆచరణలో ఇవ్వాల్సినంత తోడ్పాటు ప్రభుత్వాల నుంచి అందడం లేదు. ప్రభుత్వాలు మాటలు కాకుండా చేతల్లో చూపించాలి. చిన్న పరిశ్రమలు ఉపాధికి గ్యారంటీ ఇచ్చేవి. కేంద్రం చిన్నపరిశ్రమలకు ప్రోత్సాహకాలు ఇవ్వకుండా.. కార్పొరేట్లకు రెడ్ కార్పెట్ పరుస్తున్న దుస్థితి. ఇలాంటి లోపాలు సరిజేసుకుంటే చిన్న పరిశ్రమలు చిగురిస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు. కేరళ ఆచరణలో దాన్నే నిరూపిస్తూ చిన్నపరిశ్రమలకు పట్టం కట్టింది. దేశంలోనే చిన్నపరిశ్రమాభివృద్ధిలో ఆ రాష్ట్రం అప్రతిహతంగా దూసుకువెళుతోంది. నేడు 'జాతీయ చిన్నపరిశ్రమల దినోత్సవం' సందర్భంగా వీటన్నింటిపైనా ప్రత్యేక కథనం..

దేశంలో చిన్నపరిశ్రమలకు కేంద్ర ప్రోత్సాహకాల్లో నిరాశ ఎదురవుతోంది. దీనితో భారీగా ఎంఎస్ఎంఇల రిజిస్ట్రేషన్లు రద్దవుతున్నాయి. కార్పొరేట్లు కోట్లు కొల్లగొట్టి విదేశాలకు పరారవుతున్నా కేంద్రంలో చలనం లేదు. 'మేడిన్ ఇండియా, మేకిన్ ఇండియా' అంటూ గొప్పగా పేర్లు మారుస్తూ ప్రభుత్వం దాటేస్తోంది. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు మాత్రం కేంద్రం చేయూత ఇవ్వటం లేదు. కరోనాకు ముందు, తర్వాత చిన్నపరిశ్రమలు మరింతగా చితికిపోయాయి. ఎంతో మేధోశక్తి ఉండీ సంస్థలను నడుపుకోలేక మూతవేయాల్సిన దుస్థితి. కేంద్రం ప్రోత్సాహకాల విషయంలో మభ్యపెడుతోంది. ఆ మేరకు యువ పారిశ్రామిక వేత్తల్ని నిరాశపరుస్తోంది.

సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఇ) గడ్డు కాలాన్ని ఎదుర్కొంటున్నాయి. చిన్న పరిశ్రమలను పెద్ద మనస్సుతో చూస్తున్నామని.. భారీగా ప్రోత్సాహకాలు ఇస్తున్నామని.. బడ్జెట్‌లో కేంద్రం చెబుతున్న మాటలు నీటి మూటలే. ఒకవైపు వెంటాడుతోన్న ఆర్థిక మందగమనం భయాందోళనలు కలిగిస్తున్నాయి. మరోవైపు ప్రభుత్వ ప్రోత్సాహకాలు నిరాశజనకంగా ఉండటంతో వేలాది సంస్థలు మూతపడుతున్నాయి. (మిగతా 5లో..)



# స్పీడ్ పెంచిన నల్లారి..

### అసెంబ్లీల వారీగా సమీక్షలు, సమావేశాలు

అమరావతి: చాలా రోజులుగా రాజకీయాలకు ముఖం చాటేసిన నల్లారికి ..మళ్లీ యాక్టివ్ అయ్యారు. నిన్నమొన్నటివరకు కాంగ్రెస్‌లో కామ్‌గా ఓ మూల కూర్చున్న ఆయన ఇప్పుడు హ్యాండు పార్టీకి హ్యాండిచ్చి.. కమలంకి షేక్ హ్యాండ్ ఇచ్చారు. తెలుగు రాష్ట్రాల్లో తనదైన ముద్ర వేయాలని కసిగా ఉన్నారు. .అందుకే కమలతీర్థం పుచ్చుకుని రాబోయే ఎన్నికల్లో నల్లారి పవరేంటో చూపించాలనుకుంటున్నారట. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, ప్రభుత్వ విప్ గా, స్పీకర్ గా, మాజీ ముఖ్యమంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న కిరణ్ కుమార్ రెడ్డికి. అన్నమయ్య జిల్లాలో బీజేపీ నేత కిరణ్‌కుమార్‌రెడ్డి పర్యటించారు. రాజంపేట పార్లమెంట్ పరిధిలో అసెంబ్లీల వారీగా సమీక్షలు నిర్వహిస్తున్నారు. పీలేరు, పుంగనూరు, రాయచోటికి చెందిన బీజేపీ నేతలతో సమావేశం అయ్యారు. ఈనెల 30 వరకు కలికిరిలో సమీక్షలు చేయనున్నారు కిరణ్‌కుమార్ రెడ్డి. దేశంలో ప్రధాని మోడీ , హోంమంత్రి అమిత్‌షా నాయకత్వంలో దేశం పురోభివృద్ధి సాగిస్తోందని.. అది నచ్చే బీజేపీలో చేరానని కిరణ్ కుమార్‌రెడ్డి (మిగతా 2లో..)

# నేడు నగరిలో పర్యటించనున్న జగన్..

### జగనన్న విద్యాదీవెన మూడో విడత నిధుల విడుదల..



అమరావతి: సీఎం జగన్ నేడుచిత్తూరు జిల్లా నగరిలో పర్యటించనున్నారు. జగనన్న విద్యాదీవెన మూడో విడత నిధులు విడుదల చేయనున్నారు. బటన్ నొక్కి నేరుగా ఖాతాల్లోకి నిధులు బదిలీ చేయనున్నారు ముఖ్యమంత్రి జగన్. ఇదిలాఉంటే.. సీఎం జగన్ నగరి పర్యటన పొలిటికల్‌గా ఆసక్తి రేపుతోంది. 'వై నాట్ 175'.. ఇదీ.. కొన్నాళ్లుగా వైసీపీ నినాదం. ఇదే.. ఎన్నికల టార్గెట్ అంటూ నంబర్ ఫిక్స్ చేశారు వైసీపీ అధినేత, ముఖ్యమంత్రి జగన్. దానిలో భాగంగానే.. ప్రతీ నియోజకవర్గంపైన జగన్ ప్రత్యేకంగా ఫోకస్ పెట్టి.. ఎప్పటికప్పుడు అందుతున్న నివేదికలతో అలర్ట్ అవుతున్నారు. దాంతోపాటు.. అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో మరింత స్పీడప్ చేశారు. జిల్లాలు, నియోజకవర్గాల పర్యటనలలో వేగం పెంచారు సీఎం జగన్. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతోపాటు పార్టీని బలోపేతం చేసే ప్రణాళికల్లోనూ నిమగ్నమయ్యారు.తాజాగా.. ముఖ్యమంత్రి జగన్ సోమవారం నాడు మంత్రి, వైసీపీ ఫైర్ బ్రాండ్ రోజా నియోజకవర్గమైన చిత్తూరు జిల్లా నగరిలో పర్యటించనున్నారు. జగనన్న విద్యా దీవెన మూడో విడత కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఉదయం 10:15 గంటలకు నగరి చేరుకోనున్న సీఎం జగన్.. అక్కడి టవర్ క్లాక్ సెంటర్ నుంచి సభాస్థలి వరకు రోడ్ షోలో పాల్గొంటారు. అనంతరం జగనన్న విద్యాదీవెన కార్యక్రమంలో భాగంగా.. బటన్ నొక్కి నేరుగా తల్లుల ఖాతాల్లోకి నిధులు జమ చేయనున్నారు. నగరి బహిరంగ సభలో పాల్గొని.. ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. అయితే.. టీడీపీ, జనసేన నగరి నియోజకవర్గంపై స్పెషల్ ఫోకస్ పెట్టిన నేపథ్యంలో సీఎం జగన్ ఏం మాట్లాడతారన్నది ఆసక్తిగా మారింది. ఇక.. మరోవైపు సీఎం జగన్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు డిప్యూటీ సీఎం నారాయణస్వామి, మంత్రులు పెద్దిరెడ్డి, ఆర్కే రోజా. నగరి కార్యక్రమం ముగిసిన తర్వాత.. మధ్యాహ్నం 1.45 గంటలకు రేణిగుంట ఎయిర్‌పోర్ట్ నుంచి గన్నవరం విమానాశ్రయానికి తిరిగి పయనమవుతారు సీఎం జగన్. అక్కడి నుంచి తాడేపల్లి నివాసానికి చేరుకోనున్నారు. అటు.. నగరి మంత్రి రోజా సొంత నియోజకవర్గం కావడంతో సీఎం జగన్‌కు అదిరిపోయే రీతిలో స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దాంతో.. అందరి దృష్టి సీఎం జగన్ నగరి పర్యటనపై పడింది.

# రూ 6.4కోట్ల విలువైన అక్రమ బంగారం పట్టివేత



.విజయవాడ :అక్రమంగా తరలిస్తున్న రూ. 6.4 కోట్ల విలువైన బంగారాన్ని విజయవాడ కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దుబాయ్, శ్రీలంక మూలాలకు చెందిన స్మగ్లింగ్ బంగారాన్ని ఆంధ్రప్రదేశ్‌లోకి తరలిస్తున్న కేసును చేదించిన అధికారులు చేకచక్యంగా బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. శనివారం తెల్లవారుజామున బొల్లాపల్లి టోల్ ప్లాజా వద్ద, కస్టమ్స్ (ప్రివెంటివ్) కమిషనరేట్, విజయవాడ అధికారులు చెన్నై నుండి విజయవాడకు కారులో వెళుతున్న స్మగ్లింగ్ బంగారం క్యారియర్‌ను అడ్డగించి అతని నుండి దాదాపు 4.3 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.. బంగారం స్మగ్లింగ్ స్వభావాన్ని మభ్యపెట్టేందుకు బంగారంపై ఉన్న విదేశీ గుర్తులను ఉద్దేశపూర్వకంగా తొలగించినట్లు తెలుస్తోంది. ఈ ఆపరేషన్‌కు కొనసాగింపుగా, అధికారులు క్యారియర్ ప్రాంగణంలో సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి రూ. 1.5 లక్షల విలువైన విదేశీ కరెన్సీ (కువైట్ దినార్ ఖతార్ రియాల్, ఒమన్ రియాల్ మొదలైనవి)తో పాటు 6.8 కిలోల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. కస్టమ్స్ చట్టం 1962లోని నిబంధనల ప్రకారం స్మగ్లింగ్ చేసిన బంగారం క్యారియర్‌ను అరెస్టు చేశారు. విశాఖపట్నంలోని ఆర్థిక నేరాలను విచారించేందుకు ప్రత్యేక న్యాయమూర్తి 13 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి నిందితుడిని రిమాండ్ చేశారు. కస్టమ్స్ అధికారులు స్మగ్లింగ్ బంగారం వెనుక సిండికేట్‌లను గుర్తించడంలో చాలా కష్టమైన పనిని ఎదుర్కొంటారు, ఎందుకంటే భారతదేశంలోకి అక్రమంగా తరలించబడిన బంగారం తక్షణమే పాడు చేయబడి, విదేశీ గుర్తులను తొలగించడానికి కరిగిపోతుంది, బంగారాన్ని అంతర్గత ప్రాంతాలకు తరలించడానికి ముందు గడిచిన రెండు సంవత్సరాలు విజయవాడ కస్టమ్స్ (ప్రివెంటివ్) కమిషనరేట్ పరిధిలో సుమారు రూ. 40 కోట్ల విలువైన 70 కిలోల స్మగ్లింగ్ బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.

# భవిష్యత్తు పార్స్ ఆధ్వర్యంలో రానున్న నూతన రాజకీయ పార్టీదే..

### పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ కటికల శివ భాగ్యారావు

**10 లక్షల సభ్యత్వం పూర్తవగానే పార్టీ పేరు ప్రకటిస్తాం: తట్టి అర్జున్ రావు**

**పార్స్ ఆధ్వర్యంలో వస్తున్న నూతన పార్టీ విధివిధానాల రూపకల్పనకై విజయవాడ లో సమావేశం...**

**పోటీ చేయడానికి అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ...**

**మేనిఫెస్టోను విడుదల చేసిన పార్స్ స్టేట్ స్పోక్ పర్సన్: నమ్మి అప్పారావు**




విజయవాడ (ప్రజాపాలన ప్రతినిధి): పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో బి సి ముఖ్యమంత్రి నినాదం తో త్వరలో ప్రకటించబోవు నూతన రాజకీయ పార్టీ విధివిధానాల గురించి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని 175 నియోజకవర్గాలలో 26 పార్లమెంటు స్థానాలలో ,జిల్లా పరిషత్,మండల పరిషత్, గ్రామస్థాయి కమిటీల విషయాలలో పరిశీలన నిమిత్తం ఆదివారం విజయవాడ దుర్గాపురం లో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్య రావు ఐఆర్ఎస్ విఆర్ఎస్, విజయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అధినేత తట్టి అర్జునరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన కార్యకర్తలు వారి అభిప్రాయాలను వారు ఎక్కడ పోటీ చేయాలి అనే ఉద్దేశాన్ని పార్స్ అధిష్టానం ముందు ఉంచడం జరిగిందని,పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో ఏర్పడబోవుచున్న పార్టీలో గ్రామస్థాయి నుండి పార్లమెంటు స్థాయి వరకు నూతన పార్టీ తరఫున సేవ చేయడానికి ఎన్నికలలో పోటీ చేయుడానికి అనేకమంది దరఖాస్తులు ఇవ్వడం జరిగిందన్నారు. అంతేకాక వారు పోటీ చేయాలనుకున్న ప్రాంతంలో బహుజన కులాల ప్రజలైన ఎస్సీ ఎస్ టి బి సి మైనారిటీ మరియు అభ్యుదయవాదులు ఎవరెవరు ఎంతమంది ఉన్నారు అనే విషయాలను లిఖిత పూర్వకంగా,సభా వేదిక నుండి తెలియజేశారు. నూతన రాజకీయ పార్టీ తరఫున పోటీ చేసి విజయం సాధించేలా కార్యాచరణ రూపొందించుకొని అధిష్టానానికి తెలియజేశారు. అంతేకాకుండా పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో ఏర్పడిపోయే నూతన రాజకీయ పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయాలను అనుసరించి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ప్రతి ఒక్కరు తెలియజేశారు. మేనిఫెస్టో ని ఈ సందర్భంగా స్టేట్ స్పోక్స్ పర్సన్ నమ్మి అప్పారావు యాదవ్ చదివి వినిపించారు, అనంతరం విచ్చేసిన సభ్యులు సూచనలు చేశారు . నలుమూలల నుంచి విచ్చేసిన సభ్యులు వారి వారి అభిప్రాయాలను సభ ముందు ఉంచారు. (మిగతా 2లో..)


ఆంధ్రా & తెలంగాణ రాష్ట్రాల పరిధిలో ఉన్న మండలాలలో పొలిటికల్ లీడర్స్, ప్రామినెంట్ లీడర్స్ మరియు ఎన్జీవోస్‌ల నుండి ప్రస్తుత రాజకీయ పరిస్థితుల మీద ఒక 3 నిమిషాల నిడివిగల బైట్ తీసుకుని పంపించగల సత్తాఉండి, స్వంత ద్విచక్ర వాహనం, హెచ్.డి. క్వాలిటీ ఉన్న స్మార్ట్ ఫోన్ కలిగిన అభ్యర్థులు కావలెను.

వేతనం : 15,000/- P.M. + TA DA Actual

Forward applications through WhatsApp to the following no

AP Contact

9441503772, 9000621111

TS Contact

9154958315,8886022523



మాస్టర్ కీ TV ఛానల్

Sneha TV

NEWS IS RIGHT

## భవిష్యత్తు పార్స్ ఆధ్వర్యంలో రానున్న

# నూతన రాజకీయ పార్టీదే..







**(మొదటిపేజీ తరువాయి)**

తెలంగాణ నుంచి వచ్చిన పార్స్ సభ్యులు రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ ఎల్లాస్వామి మాట్లాడుతూ కుల, మత,వర్గ రహిత సమాజం కేవలం డాక్టర్ కటికల శివ భాగ్య రావు ఆధ్వర్యంలో నిర్మితమవుతున్న నూతన రాజకీయ పార్టీ ద్వారానే సాధ్యమవుతుంది అని అంతేకాక నేటి మన సమాజం పురుషాధిక్య ప్రవర్తన నుండి బయటకు వచ్చి స్త్రీలకు సమాన హక్కులు సాధించాలి అంటే పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో ఏర్పడే నూతన పార్టీ ద్వారానే సాధ్యమని ఎల్లా స్వామి అన్నారు. అనంతరం మరో స్టేట్ స్పోక్స్ పర్సన్ పరమశివం మాట్లాడుతూ గత రెండు పర్యాయాల నుండి అనేక పార్టీలు చుట్టూ తిరిగి తనకు ఏ విధమైన లబ్ధి లేదు అని గ్రహించి మన కోసం ఏర్పాటు చేసిన పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి సభ్యునిగా చేరానని, త్వరలో ఏర్పాటు చేయబోవు నూతన రాజకీయ పార్టీ ఆశయాలను మేనిఫెస్టో ను ప్రజలలోకి తీసుకెళ్లి రాబోవు ఎన్నికలలో గెలిచి అసెంబ్లీలో గాని పార్లమెంట్లో గాని కూర్చుంటాను అని సగర్వంగా అన్నారు. అనంతరం నేషనల్ కన్వీనర్ శివ భాగ్యరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక స్థానం లో అభ్యర్థిని ఎంపిక చేసిన తరువాత ఎలాంటి ఒత్తిడిలకు లోను కాకుండా అదే అభ్యర్థిని కొనసాగిస్తామని సభాముఖంగా తెలిపారు . అంతేకాక అభ్యర్థి కూడా తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి పార్టీ ఆలోచనా విధానాన్ని ప్రజల లోకి తీసుకు వెళ్లి పార్టీని బలోపేతం చేయాలని అని అన్నారు. ఇలా ప్రజలలోకి వెళ్లే సందర్భాలలో మీడియా అడ్వకేట్ మెంబర్షిప్ (MAAM) కార్యక్రమాన్ని అనుసరించాలన్నారు. మనకు ఉన్న ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా సోషల్ మీడియాను ఉపయోగించి ప్రజలకు మరింత అవగాహన కల్పించాలి అన్నారు. ఏర్పడ పోయే పార్టీని దృష్టిలో ఉంచుకొని కొన్ని కమిటీలకు చైర్మన్లను వైస్ చైర్మన్ లను అలాగే సభ్యులను నియమించడం జరిగిందన్నారు .ఒక రాజకీయ పార్టీ లో ముఖ్యమైన కమిటీ స్టీరింగ్ కమిటీ అనీ ఆ కమిటీకి తట్టి అర్జున్ రావు ఎడ్యుకేషనిస్ట్ బిసి కమ్యూనిటీ నుండి ని చైర్మన్ గా, వైస్ చైర్మన్ గా కరీముల్లా ని మైనారిటీ కులం నుండి మరో కో చైర్మన్గా కటికల రవికుమార్ దళిత క్రిస్టియన్ మరియు స్టేట్ కోఆర్డినేటర్స్ / స్పోక పర్సన్స్ అందరూ స్టీరింగ్ కమిటీలో మెంబర్స్ గా ఉంటారని .దాసరి కేశవులు ,నమ్మి అప్పారావు యాదవ్ పై కమిటీని ప్రపోజ్ చేశారు మరియు విచ్చేసిన సభ్యులు అందరూ అంగీకరించారు. మరియు క్రమశిక్షణ సంఘం చైర్మన్ గా దాసరి కేశవులు అంగీకారం తెలిపారు. మరో కమిటీ స్టేట్ కమిటీ. ఈ కమిటీలో చైర్మన్, కో చైర్మన్ తో పాటు ఒక్కొక్క కులము నుండి కొంతమంది సభ్యులు ఉండాలనేది ఒక ప్రతిపాదన. స్టేట్ కమిటీ లో ఉండేవారు పార్టీ బలోపేతానికి కృషి చేయాలి. దీనితో పాటు ఒక కన్వీనర్ నమ్మి అప్పారావు యాదవ్ ను హెడ్ క్వార్టర్ నియమించడం జరిగింది. మరో ఇద్దరూ ట్రెజరర్లుగా నియామకాలు చేయవలసి ఉంది అన్నారు. ఒక ట్రెజరర్ గా పరమశివం అంగీకరించారు . రాష్ట్రంలోని కొత్త పార్టీ గురించి చర్చించడానికి మీటింగులు పెట్టే విషయం లో ఉత్తరాంధ్ర కు ప్రసాద్






రావు ను, రాయలసీమకు బలరామును, కోస్తా ఆంధ్రకు (గోదావరి జిల్లాల నుండి నెల్లూరు జిల్లా వరకు) ప్రకాష్ ను నియమించారు. గ్రామస్థాయి నుండి పార్లమెంట్ స్థాయి వరకు నియామకాలు మరియు ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల గురించి చర్చించడం వీరి బాధ్యత .మేనిఫెస్టో కమిటీ విషయం నమ్మి అప్పారావు దగ్గర చర్చించాలి . ఈ నియామకాల విషయంలో విచ్చేసిన సభ్యులందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవడం జరిగింది. స్టీరింగ్ కమిటీ చైర్మన్గా నియమితులైన తట్టి అర్జున్ రావు మాట్లాడుతూ అనేక మంచి విషయాలు పార్టీ అభివృద్ధి గురించి మాట్లాడటం జరిగింది అని అంతేకాక ఈరోజు నియామకం పత్రాలు అందుకున్న ప్రతి ఒక్కరికి శుభాభినందనలు తెలియజేశారు. అనంతరం సభ్యులు ముక్తకంఠంతో పార్టీ పేరు ప్రకటించే సమయం లో 10 లక్షల మంది సభ్యులను సమీకరిస్తామని అన్నారు. రాష్ట్ర అడ్వకేట్ వింగ్ స్టేట్ సెక్రటరీగా సింగన్న గౌడ్ ను నియమించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు సంబంధించిన కోఆర్డినేటర్లు, స్పోక్స్ పర్సన్స్ ఇతర సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు




## ఎమ్మెల్యే గారు.. సోల్లు కవుర్లు మానీ గుంతలమయంగా మారిన రోడ్డను పూడ్చండి: జనసేన నాయకులు పాలంకి సారధి



గుడివాడ : గుడివాడ ఎమ్మెల్యే గారు రాష్ట్రంలో ప్రతి పక్ష నాయకులను విమర్శిండం, సోల్లు కవుర్లు చెప్పాడం మానీ, ఓట్లు వేసి 4సార్లు గెలిపించిన ప్రజల సమస్యలపై శ్రద్ధ వహించాలని జనసేన నాయకుడు పాలంకి సారధి కోరారు. ఆదివారం స్థానిక పెదఎరుకపాడులోని వార్పు రోడు పూర్తిగా గోతుల మాయం అయిన పట్టించుకోకవడంతో జనసేన నాయకులు పాలంకి సారథి అధ్వర్యంలో మునిగిపోయిన గోతిలో నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్బంగా జనసేన నాయకలు సందు పవన్, పేర్ని జగన్, రామిశెట్టి మురళీలతో కలసి సారధి మాట్లాడుతూ పెద్దఎరికిపాడులోని వార్పు సమీపంలో రోడ్డు గోతులు పడి నీరు చెరడం జరిగిందన్నారు. అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళిన పట్టించుకోలేదన్నారు. ఎంపి బాలశౌరి గుడివాడ నియోజవర్గంలో ఒక్క శంకుస్థాపనల కార్యక్రమాలకు మాత్రం వస్తారని విమర్శించారు. ప్రజల నుండి ట్యాక్స్‌ల రూపాపంలో లక్ష వస్తువులు చేస్తే వాటిలో 50వేలు మాత్రమే సంక్షేమ పథకాలు ఖర్చు చేస్తునరని, మిగిలిని 50శాతం ఏమి చేస్తునరో చెప్పాలన్నారు. పెద్దఎరికిపాడులో వైసిపికి చెందిన అగ్రనాయకులు ఉన్న సమస్యలను పట్టించుకోరని విమర్శించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని గుడివాడ అభివృద్ధికి చేసింది ఏమి లేదన్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి ఈ సమస్యలను పరిష్కంరిచాలని కోరారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు అర్జా కృష్ణ, పందిళ్ళ గణపతి ,షేక్ కరీం, చింతా రామకృష్ణ, వడ్డే గరి, కోట్టు శ్రీను, పండు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ సామాజిక పెన్షన్లు ఇవ్వాలి



పల్నాడు జిల్లా. నరసరావుపేట – ఆగస్టు 27 (ప్రజా పాలన ప్రతినిధి. )ప్రభుత్వం ఉద్యోగులకు పెన్షన్ గ్యారెంటీ ఇచ్చిన విధంగా రాష్ట్రంలో కష్టజీవులకు కూడా టెన్షన్ గ్యారెంటీ ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బస్సు యాత్రలో భాగంగా ఆదివారం నరసరావుపేట పట్టణంలోని జమిందార్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో కామ్రేడ్ రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ స్కీములు అమలు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి గురించి ఆలోచించడం లేదని అన్నారు. జగన్ కక్ష పూర్తి రాజకీయాలు చేస్తున్నారని అభివృద్ధి గురించి ఆలోచించడం లేదని అన్నారు. ఇటీవల జరిగిన టిడిపి మహానాడులో చంద్రబాబు నాయుడు జగన్ను తలదన్నే స్కీములను అమలు చేస్తారని



హామీలు ఇచ్చారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలని, 60 సంవత్సరాలు పైబడిన వారందరికీ ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. బస్సు యాత్ర ముగింపు సందర్భంగా తిరుపతిలో నిర్వహించే సదస్సులో వృద్ధులైన పెన్షన్దారుల కోసం, వారి సంక్షేమం కోసం తీర్మానాలు చేసి, పోరాటాలు చేస్తామన్నారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరావు మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఐదు డిమాండ్లను ప్రధాన రాజకీయ పార్టీలకు అందజేస్తుందని అన్నారు. పేదలకు కనీస పెన్షన్ 5 వేలు ఇవ్వాలని, భార్యాభర్తలు అర్హులైతే ఇద్దరికీ పెన్షన్లు ఇవ్వాలని, విభిన్న ప్రతిభావంతులైన అన్ని తరగతుల వారికి 7000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, వృద్ధులకు ప్రత్యేకమైన ఆరోగ్య బీమా పథకాన్ని అమలు చేయాలని, ఎల్ఐసి సంస్థలో అన్ క్లైమ్ గా ఉన్న ఒక లక్ష 70 వేల కోట్ల ధనాన్ని వృద్ధుల సంక్షేమ నిధిగా పెట్టాలని సమావేశంలో తమ తీర్మానాలను హర్షధ్వనాలతో ఆమోదించాలని కోరారు. రానున్న రోజుల్లో సంక్షేమ పెన్షన్ దారులు అందర్నీ సమీకరించి ప్రభుత్వంపై యుద్ధం చేస్తామన్నారు. ఉద్యోగులకు గ్యారెంటీ లాగా పేదలకు పెన్షన్ భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ అధ్యక్షత వహించారు. జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు అతిథులను వేదికపైకి ఆహ్వానించారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి నాయకులు అక్కినేని వనిజ, జంగాల అజయ్ కుమార్, వై చెంచయ్య, యువజన నాయకులు లెనిన్ బాబు, శివారెడ్డి, జాన్సన్ బాబు, సీజే ప్రతాప్, పరుచూరి రాజేంద్ర బాబు పాల్గొన్నారు.

## స్పీడ్ పెంచిన నల్లారి..


**(మొదటిపేజీ తరువాయి)**

పార్టీలో చేరిన సందర్భంలో స్పష్టం చేసిన విషయం తెలసిందే. 7 శాతం నుంచి 37 శాతానికి బీజేపీ ఎదిగిన విధానం.. 47 శాతం నుంచి 19 శాతానికి కాంగ్రెస్ పడిపోవడం సాధారణ అంశం కాదన్నారు కిరణ్ కుమార్‌రెడ్డి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చివరి సీఎంగా, అంతకుముందు స్పీకర్‌గా పనిచేశారు కిరణ్. రాష్ట్ర విభజన తర్వాత కాంగ్రెస్‌కు గుడ్ బై చెప్పి.. సొంతగా సమైక్యాంధ్ర పార్టీ పెట్టారు. 2014 ఎన్నికల్లో ఆయన పార్టీ ఘోర పరాభవం చవిచూసింది. దీంతో ఆ తర్వాత మళ్లీ కాంగ్రెస్ లోకి రీఎంట్రీ ఇచ్చారు. ఆపార్టీకి పూర్వ వైభవం తెస్తారని ఆశించినా.. ఎందుకో అంటీముట్టనట్లుగా ఉన్నారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన కిరణ్.. ఇప్పుడు అదే కాంగ్రెస్‌కి రెండోసారి రాజీనామా చేసి బీజేపీలో చేరి.. పొలిటికల్ స్పీడ్ పెంచారు..

## డాక్టర్ వైయస్ఆర్ ఉచిత పంటల బీమా పథకానికి 10వ జాతీయ సమీక్షా సమావేశంలో భారత ప్రభుత్వ ప్రశంసలు

స్పెషల్ కరస్పాండెంట్, ప్రజాపాలన : వివిధ రాష్ట్రాలలో ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన ద్వారా అమలవుతున్న పంటల బీమా పథకాన్ని సమీక్షించడానికి “10వ జాతీయ సమీక్ష సమావేశాన్ని” భారత ప్రభుత్వం 26-27 ఆగస్టు 2023న ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని రిషికేశ్లో నిర్వహించింది. సి హరి కిరణ్, ఐఎఎస్,వ్యవసాయ ప్రత్యేక కమిషనర్ ఈ జాతీయ స్థాయి సదస్సులో పాల్గొని, ఆంధ్రప్రదేశ్ కేవలం ఇ-క్రాప్ రిజిస్ట్రేషన్ ఆధారంగా అత్యంత పారదర్శకంగా అమలు చేయబడుతున్న డాక్టర్ వైయస్ఆర్ ఉచిత పంటల బీమా పథకం- పి యమ్ యఫ్ బి వై గురించి సమగ్రంగా వివరించడం జరిగింది.రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని, కేవలం ఇ-క్రాప్ రిజిస్ట్రేషన్ ఆధారంగా సాగుచేసిన ప్రతీ నోటిఫై చేసిన పంటను ఉచిత పంటల బీమా పథకం ద్వారా బీమా రక్షణ కల్పించే విధంగా విశిష్టమైన నమూనా రూపొందించి తద్వారా యూనివర్సల్ కవరేజీని సాధించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఈ వేదికపై ప్రత్యేకంగా కొనియాడడం జరిగింది. పంటల బీమా పరిధిలోని కవరేజీని పెంచడానికి ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా ఆంధ్ర ప్రదేశ్ వ్యవహరించిందని కూడా భారత ప్రభుత్వం ప్రశంసించింది.ఆంధ్ర ప్రదేశ్ ఉచిత పంటల బీమాకు రూపాయి మాత్రం రైతులు చెల్లించే విధంగా 2019లోనే తొలి అడుగులు చేయగా, మహారాష్ట్ర, ఒరిస్సా, పుదుచ్చేరి మరియు మేఘాలయ వంటి ఇతర రాష్ట్రాలు ప్రస్తుతం 2023- 24లో రైతులు చెల్లించాల్సిన రూ. 1/- ప్రీమియంతో చెల్లించే విధంగా పంట బీమాను ప్రకటించాయి.వ్యవసాయ శాఖ కమీషనర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, పారదర్శకంగా యూనివర్సల్ కవరేజీని అమలు చేయడమే కాకుండా రిస్క్ ని సమర్ధంగా నిర్వహించేలా భారత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రత్యామ్నాయ మోడల్స్ తోడవడంతో 2023-24 టెండర్ సైకిల్లో దేశంలోనే అతి తక్కువ ప్రీమియం రేట్లను ఆంధ్ర ప్రదేశ్ సాధించగలిగిందని నొక్కిచెప్పారు. రాష్ట్రానికి తగిన మోడల్ ని ఎంచుకోవడానికి రాష్ట్రాలకు నిర్ణయాధికారం ఇచ్చిన భారత ప్రభుత్వానికి ధన్యవాదాలు. తెలియజేసారు.

## న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: ప్రకాశం జిల్లా ప్రిన్సిపల్ జడ్జి భారతి



చీరాల, ఆగష్టు 27, ప్రజాపాలన : న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి, తన వంతు కృషి చేస్తానని, ప్రకాశం జిల్లా ప్రిన్సిపల్ జడ్జి భారతి అన్నారు. బాపట్ల జిల్లా చీరాల సీనియర్ సివిల్ జడ్జి కోర్టును, ప్రకాశం జిల్లా ప్రిన్సిపల్ జడ్జి భారతి సందర్శించారు. ఈసందర్బంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరవ రమేష్‌బాబు ఆధ్వర్యంలో, న్యాయవాదులు, జడ్జి భారతిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించి, శాలువా కప్పి, పుష్పగుచ్చాలు అందజేసి, ఘనంగా సత్కరించారు. అనంతరం మదర్ థెరిస్సా జయంతిని పురస్కరించుకొని, మదర్ థెరిస్సా చిత్రపటా న్ని, జిల్లా జడ్జి భారతి చేతుల మీదుగా ఆవిష్కరించారు. జూనియర్ న్యాయవాదులకు, సివిల్ ప్రొసీజర్ బుక్స్ ను, జిల్లా జడ్జి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి భారతి మాట్లాడుతూ, న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి, తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సుధా, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి నిషాద్ నాజ్, న్యాయవాదులు కరవది భానుప్రకాష్, బూదరాజు శశి కిరణ్, ఎం.రవికుమార్, షేక్.సిరాజ్, తారక రామారావు,ఎం.సతీష్ రెడ్డి, టి.శకుంతల, బి.బాలసుబ్రమణ్యం, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో గెలిచేది తెలుగుదేశం పార్టీనే



పర్చూరు, ఆగష్టు 27, ప్రజాపాలన : ఉమ్మడి ప్రకాశం, బాపట్ల జిల్లాల పరిధిలోని, అన్ని నియోజక వర్గాలలో అత్యధిక మెజారిటీతో, తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేస్తామన్న ఆత్మవిశ్వాసాన్ని, తెలుగుదేశంపార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావు వ్యక్తం చేశారు.తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన, తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం మంగళ గిరిలో, జరిగిన రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ, 2024 ఎన్నికలలో వైసీపీని ఇంటికి పంపడం ఖాయ మని, తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రావడం ఖాయమని స్పష్టం చేశారు. టిడిపి రాష్ట్రస్థాయి విస్తృతసమావేశంలో, ఉమ్మడిప్రకాశం జిల్లా ఎమ్మెల్యే లు ఏలూరి, గొట్టిపాటి, డిబివి స్వామి, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే ముత్తుముల, చీరాల ఇంచార్జ్ ఎం.ఎం.కొండయ్య, తదితర ఉమ్మడి ప్రకాశం, బాపట్ల జిల్లాల టిడిపి నేతలు హాజరయ్యారు.

## అక్రమాలకు నిలయంగా దళిత బంధు పథకం

తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి దళిత బంధు పథకం అక్రమాలకు నిలయంగా మారింది. అనర్హులకు స్వాగతం పలుకుతూ నిబంధనలకు విరుద్ధంగా ఎంపికలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. కొత్త బంధు పథకం కు నిరుపేదలైన భూమిలేని వారు నిరుపేదలు అర్హులు అయితే నిబ్బందులకు విరుద్ధంగా భూమి గల వారిని ఇట్లు నెలకొల్పి నడుస్తున్న వారిని ఎంపిక చేసి లక్ష రూపాయలు దండుకునేందుకు నాయకులు అధికారులు గాలం వేసినట్లు తెలుస్తోంది. నువ్వులను ఎంపిక చేస్తే ఎలాంటి డబ్బులు రావని అనరులను ఎంపిక చేస్తే ఎంతో కొంత లాభం ఉంటుందని అధికారులు నాయకులు ఆలోచిస్తున్నారు రెండవ విడత లీస్టును కలెక్టర్కు అందజేశారు అదే 6లిస్ట్ నువ్వు కలెక్టర్ ఎంపీటీవో అధికారులకు పంపించి బందు గురించి పరిశీల చేయాలని ఆదేశించారు. దళిత బంధు పథకం ద్వారా విప్పట్లను నిర్వహించి దరఖాస్తులను స్వీకరించి ఎంపిక చేయాల్సి ఉంది అయితే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించి అనర్హుల లిస్టును ఎంపీడీవోలకు పంపి వారిని ఎంపిక చేసి తిరిగి పంపించాలని ఆదేశించినట్లు విశ్వాసనీయ వర్గాల సమాచారం. ఒక్కో ఇంటిలో ఇద్దరినీ, భూమి గల వారిని, అదేవిధంగా 50 సంవత్సరాలు పైబడిన వారిని ఎంపిక చేయుటకు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు చేస్తున్నట్లు సమాచారం. నియోజకవర్గంలో దళిత బంధు పథకం ద్వారా ఎంపిక చేయడానికి జిల్లా కలెక్టర్ జిల్లా అధికార యంత్రాంగం నుండి ఎంపీడీవోలకు విష్ణు అధికార యంత్రం పంపించడం ఇదే ఆధారం 70 శాతం మంది అన్నారు. మండల అధికారులపై ఒత్తిడి తేవడంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు. దళిత బంధు పథకం అధికారం యంత్రాంగం గాని అధికారులు గానీ మండల అధికారులు కానీ ఎలాంటి ప్రచారం చేయడం లేదు బుట్టు చప్పుడు కాకుండా అన్నారులను ఎంపిక చేసేందుకు అధికారులు దరఖాస్తు స్వీకరిస్తున్నారు. అధికారులు దరఖాస్తులు స్వీకరించి ఎంపిక చేయాలి. అయితే జిల్లా కలెక్టర్ కానీ మండల ఎంపీడీవోలుకు నీలాంటి ప్రచారం నిర్వహించకుండా దరఖాస్తు శివ భరించకుండా ప్రజాప్రతి నిధుల నుండి లిస్టు మాత్రమే సేకరించి అభ్యలా దరఖాస్తులను తీసుకుంటున్నారు. దళిత బంధు నియమ నిబంధనలు ఏవి కూడా ప్రచారం సాగడం లేదు గుట్టుచప్పుడు కాకుండా లిస్ట్ తయారు చేయడం ఎంత చేయడం జరుగుతుంది. పంచాయతీల దగ్గర కానీ ఎంపీడీవో కార్యాలయాలు దగ్గర కానీ లీస్టులను ఎక్కడ కూడా పెట్టలేదు నోటీస్ బోర్డ్ లపై లిస్టులను పెట్టలేదు. వచ్చే ఎన్నికల్లో గెలుస్తామో గెలువమని ఈసారే ఎంతో కొంత సంపాదించుకుందామని అధికారులు డబ్బులు ఇచ్చిన వారి పేర్లనే పెట్టాలని సూచిస్తున్నట్లు సమాచారం. స్థానిక ఎమ్మెల్యే నివారణ కోరెందుకు ప్రజాపాలన ప్రయత్నించక ప్రజా ఎమ్మెల్యే అందుబాటులో లేరు.

## మున్సిపాలిటీలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం



మధిర ఆగస్టు 27 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడు భాగంగా మున్సిపాలిటీలో గడపగడప కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా రెండో డివిజన్ పరిధిలోగల బూత్ కమిటీల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిమిర్యాల వెంకటరమణ గుప్తాలి అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా మిర్యాల వెంకటరమణ గుప్తా మాట్లాడుతూ.. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కెసిఆర్ మోసపూరిత మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఇప్పుడు ఎలక్షన్లు వచ్చాయని చెప్పి హుటాహుటిన రైతు రుణమాఫీ చేశారు ప్రభుత్వం చేసిన రుణమాఫీ రైతులు కట్టిన వడ్డీలకే సరిపోయినాయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు ఒకేసారి రుణమాఫీ చేస్తాం అన్నారు, గ్యాస్ బండను 500 రూపాయలకే అందిస్తామని ఒకే కుటుంబంలో ఇద్దరికీ ఆసరా పెన్షన్లు అందజేస్తామని తెలియజేశారుఈ సమావేశంలో మండల బూత్ కమిటీల ఇన్చార్జ్ లిబండారు నరసింహారావులి క్లస్టర్ ఇంచార్జిలు లిబోల్లెద్దు రాజేంద్ర, ఆదిమూలం శ్రీనివాసరావులి డివిజన్ కమిటీ సభ్యులు గౌసుద్దీన్, షన్ను, షేక్ బాజీ, ఎర్రగుంట రమేష్, అద్దంకి మంజీరా మొదలగువారు పాల్గొన్నారు .

## 31 న ఎల్ బి స్టేడియంలో భూగ్రహీతలతో ఆత్మీయ సమ్మేళనం : న్యాయవాది డాక్టర్ షేక్ జిలాని




హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):గత 14 సంవత్సరాలుగా మన్సురాబాద్ కామినేని హాస్పిటల్ సమీపంలోని ప్రైవేట్ ల్యాండ్ విషయమై తాను పోరాటం చేసి హైకోర్టు ద్వారా అన్ని వర్గాల నిరుపేద ప్రజలకు ఉచిత 100 గజాల స్థలాన్ని ల్యాండ్ ఓనర్ ద్వారా గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ తో ఇవ్వడం జరిగిందని హై కోర్టు సీనియర్ న్యాయవాది డాక్టర్ షేక్ జిలాని తెలిపారు.ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ స్థలం విషయాన్ని పురస్కరించుకొని ఈ నెల 31 వ తేదీన ఎల్ బి స్టేడియంలో ఆ భూమిని పొందనున్న అన్ని వర్గాల వారితో ఆత్మీయ సమ్మేళన బహిరంగ సభను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ యొక్క మహా ఆత్మీయ సమ్మేళన బహిరంగ సభ ప్రభుత్వానికి,ప్రభుత్వ ప్రజాప్రతినిధులకు, ఉన్నత స్థాయి అధికారులకు వ్యతిరేకం కాదని, నిరుపేదల జీవితాలలో వెలుగులు నింపే ప్రయత్నంలో ఇది ఒక మహాయజ్ఞం గా భావించి అందరు సహకరించాలని,ఈ ఆత్మీయ సమ్మేళనంలో అందరు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## రైతును రాజు చేయడమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యం: వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి



చీరాల, ఆగష్టు 27, ప్రజాపాలన : రైతును రాజు చేయడమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమని, సీఎం జగన్ ఆశయాలకనుగుణంగా, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి, వైసీపీ ఇన్చార్జి కరణం వెంకటేష్ లు, చీరాల నియోజకవర్గ పరిధిలోని రైతుల సంక్షేమానికి, విశేష కృషి చేస్తు న్నారని, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి స్పష్టం చేశారు. చీరాల మండలం కావూరివారిపాలెం పంచాయతీ పరిధి లో,ఉద్యానవన శాఖ చీరాల డివిజన్ హెచ్.ఓ.ఆలేఖ్య, ఇతర అధికారులతో కలిసి, చైర్మన్ రమణారెడ్డి, ఉద్యానవన పంటలను పరి శీలించా రు. వారు రైతులతో మాట్లాడుతూ, ప్రభుత్వం నుండి వచ్చు సంక్షేమ పథకాల గురించి వివరించారు. తైవాన్ స్ప్రేయర్లు 40 శాతం సబ్సిడీ కింద రైతులకు అందుబాటులో ఉన్నాయన్నారు. ఉద్యానవన పంటలైన పూల తోటలకు, హెక్టర్కు రు.16వేలు సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుం దని, రైతులందరూ ఈ సదవకాశాలని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి, ఉద్యానవన శాఖ హెచ్.ఓ.అలేఖ్య, ఆర్.బి.కె అధికారిణి ఏమేలియా, రైతులు భోగి రెడ్డి పిచ్చిరెడ్డి, ఆసోది బంగారు రెడ్డి తదితరు లు పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సాను ఆదర్శంగా తీసుకుని మానవసేవ చేయాలి: హెచ్ఎం కె.వీరాంజనేయులు




చీరాల, ఆగష్టు 27, ప్రజాపాలన : మదర్ థెరిస్సాను ఆదర్శంగా తీసుకుని, మానవతా దృక్పథంతో పదిమందికి సేవ చేయాలని, మానవసేవ యే మాధవ సేవ అని, ఆరే రాఘవరెడ్డి మెమోరియల్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల(రెడ్డి గారి హైస్కూల్) ప్రధానోపాధ్యాయులు, యుటిఎఫ్ సీనియర్ నాయకులు కె.వీరాంజనేయులు విద్యార్థులకు పిలుపునిచ్చారు. చీరాల విఠల్నగర్లోని రెడ్డి గారి హైస్కూల్లో మదర్ థెరిస్సా జయం తి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మదర్ థెరిసా జయంతి వేడుకలను పురస్కరించుకుని, విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన వక్తృ త్వ, ఇతర పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి, హెచ్ఎం వీరాంజనేయులు బహుమతులను ప్రధానం చేశారు. తొలుత మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## దత్త క్షేత్రంలో అష్టలక్ష్మల విగ్రహాల ప్రతిష్ఠ



వేటపాలెం, ఆగష్టు 27, ప్రజాపాలన : వేటపాలెం మండలం కొత్తపాలెం రోడ్ లోని, శ్రీక్షిప్ర ప్రసన్న దత్తక్షేత్రంలో, భక్తుల సహకారంతో పంచ దత్తుల మందిరం నందు, సరస్వతి దేవి విగ్రహం మహాగణపతి విగ్రహాల వాయు ప్రతిష్ట, ప్రత్యేక పూజా కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధల తో నిర్వహించారు. భక్తుల సహకారంతో, పంచదత్తుల వద్ద పాదుకులను ఏర్పాటు చేయడంతో పాటు, క్షేత్రంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మ వారి పీఠం నందు, అష్టలక్ష్మి అవతారాల పాలరాతి విగ్రహాలను, లక్ష్మీనారాయణ విగ్రహాలను వాయు ప్రతిష్ట చేశారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల లో, అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సరస్వతి అమ్మవారిని చెరుకూరి వీరయ్య చౌదరి, గణపతి విగ్రహాన్ని చుండూరి వెంకట పద్మావ తి, నలుగురు దత్తులకు పి.సురేష్ కుమార్, చంద్రకళ లు, అక్కల కోటయ్య స్వామి వద్ద పాదుకలు పసుపులేటి మాధురి, పూజిత లు, లక్ష్మీనా రాయణ విగ్రహాలను కొల్లి వెంకటరమణ, జిందు మాధవి లు, అష్టలక్ష్మిల విగ్ర హాలను తోటకూర లోకేష్ , కెఆర్కె నాయుడు,ఊటుకూరి శ్రీ కృష్ణమూర్తి, గుర్రం రంగనాయకులు, మరియావుల వెంకటేష్, పసుపులేటి కన్నయ్యలు, అత్యంత భక్తిశ్రద్ధలతో సమర్పించారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళా భక్తులు శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి సహస్రనామ పారాయణము చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగిం ది. కార్యక్రమంలో క్షేత్ర కన్వీనర్ కె.ప్రమీలాదేవి, అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు, కోశాధికారి గుర్రం రంగనాయకులు, కటికం పూడి పూర్ణచంద్రరావు, అక్కబాబు, సుకర్ణ బాబు, మహిళా విభాగం దత్త పరివార బృందం పెనుగొండ రాజేశ్వరి, చంద్రకళ, కుమారి, పసుపులేటి లక్ష్మి, వెంకట్రావు ,అక్కల రాము, గాత్రం ఉమ, పాలేపు వెంకటేశ్వర్లు తదితర భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చిన్నతనం నుండి సేవాభావం కలిగి ఉండాలి: ప్రముఖ హృద్రోగ వైద్యనిపుణులు డాక్టర్ బాబూరావు




వేటపాలెం, ఆగష్టు 27, ప్రజాపాలన : విద్యార్థులు చిన్నతనం నుండి, సేవాభావం కలిగిఉండి, పెద్దలు, గురువుల యెడల, వినయ విధేయత లతో మెలగాలని, అంబేద్కర్ ఐడియాలజీ ఫోరమ్ ఛైర్మన్, చీరాల ప్రేమ హాస్పటల్ అధినేత, ప్రముఖ హృద్రోగ నిపుణులు డాక్టర్ ఐ.బాబూరా వు పిలుపునిచ్చారు. వేటపాలెం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో, జీవీ కేసీ హాస్టల్లో(ఏయిమ్ ఫర్ సేవ) 50 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలను, పెన్నులను అందజేశారు. మదర్ థెరిసా పుట్టినరోజు సందర్భంగా, నిరుపేదలైన విద్యార్థులకు, నోట్ పుస్తకాలను అందజేయడం సంతోషంగా ఉందన్నారు. మదర్ థెరిసాను ఆదర్శంగా తీసుకొని, సేవాతత్పరతను అలవర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. నోట్ పుస్తకాలను, పెన్నుల ను అందజేసిన డాక్టర్ బాబూరావుకు, వేటపాలెం రోటరీక్లబ్ తరపున ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు బట్టా మోహన రావు, కార్యదర్శి ఏవి సురేష్, గర్ల్స్ హైస్కూల్ హెచ్ ఎం.వి.దుర్గాప్రసాద్, రాఘవేంద్ర స్వామి, క్లబ్ సభ్యులు ప్రత్తి వెంకట సుబ్బారావు, పొగడ దండ రవికుమార్, డాక్టర్ కారంచేటి.శివరామకృష్ణ, ఖదీర్ భాష, ఉపాధ్యాయులు ప్రసాద్, ఐసిడిఎస్ సూపర్వైజర్ సజ్జా పుష్పవల్లి తదితరులు పాల్గొ న్నారు.

## వేటపాలెం రోటరీ క్లబ్ సామాజిక సేవలు ప్రశంసనీయం: రోటరీ అసిస్టెంట్ గవర్నర్ యం.సుధీర్ కుమార్



వేటపాలెం, ఆగష్టు 27, ప్రజాపాలన : వేటపాలెం రోటరీ క్లబ్ సామాజిక సేవలు ప్రశంసనీయమని, క్లబ్ అధ్యక్షులు బట్టా మోహనరావు ఆధ్వర్యంలో,నిరంతరం కొనసాగుతున్న రోటరీసేవలు,స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని, రోటరీ అసిస్టెంట్గవర్నర్ యం.సుధీర్కుమార్ అన్నారు. వేటపాలెం బీబీహెచ్ జూనియర్ కళాశాలలో, వేటపాలెం రోటరీ క్లబ్, 10వ తరగతి 1992బ్యాచ్ విద్యార్థులు, జిల్లా అంధత్వ నివారణసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో,ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్యశిబిరాన్ని,అసిస్టెంట్గవర్నర్ యం.సుధీర్ కుమార్ ప్రారంభించారు.శంకర కంటి ఆసు పత్రి వైద్యులు డాక్టర్ బిపిన్,డాక్టర్ రూతూజ, తమ వైద్యసిబ్బందితో వైద్యపరీక్షలు నిర్వహించారు. వైద్యశిబిరానికి ప్రజల నుండి విశేషస్పందన లభించింది. 165మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, వారిలో 66 మందికి ఆపరేషన్లు తప్పనిసరి అని, వైద్యులు నిర్ధారించారు.ఉచితంగా ఆప రేషన్లు చేసేందుకు, 38మంది రోగులను పెదకాకాని శంకర కంటి ఆసుపత్రికి, ప్రత్యేక వాహనంలో తీసుకు వెళ్లారు. పెద్ద సంఖ్యలో హాజరైన రోగులు, వారి సహాయకులకు,ఎటువంటి ఇబ్బంది కలుగకుండా, నిర్వాహకులు తగినఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో వేటపాలెం రోటరీ క్లబ్ అధ్యక్షులు బట్టా మోహనరావు, కార్యదర్శి ఏ.వి.సురేష్, రోటరీచార్టర్ప్రెసిడెంట్ గొల్లపూడి సీతారామ్, సభ్యులు కారంచేటి శివరామకృష్ణ, కొత్త వాసు, మున్నానాగేంద్రరావు, పొగడదండరవికుమార్, ఖదీర్భాషా, కోశాధికారి టి.కోటేశ్వరరావు, ప్రత్తి వెంకట సుబ్బారావు, దివి పవన్, ఊట్ల వెంకటేశ్వర్లు, పద్మనాభుని శ్రీనివాసరావు, తదితర రోటరీ సభ్యులు,10వ తరగతి 1992 బ్యాచ్ విద్యార్థులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అతి తక్కువఖర్చుతో,కార్పొరేట్ వైద్యసేవలను, అందించడమే శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ లక్ష్యం

**హాస్పిటల్ యం.డి.డా.తాడివలసదేవరాజు**



చీరాల, ఆగష్టు 27, ప్రజాపాలన : పేద, మధ్యతరగతి వారికి, అతి తక్కువ ఖర్చుతో, కార్పొరేట్ వైద్య సేవలను, అందించడమే శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ లక్ష్యమని, హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తాడివలస దేవరాజు స్పష్టం చేశారు.శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ పర్మినెంట్ వైద్య బృందం షుగర్ స్పెషలిస్ట్ డాక్టర్ మిథున్ కుమార్ చౌదరి, ఎముకల స్పెషలిస్ట్ డాక్టర్ చైతన్య చౌదరి లు సామాజిక సేవా దృక్పథంతో, నామ మాత్రపు ఫీజులతో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందిస్తుండటం ప్రశంసనీయమని, ఆయా వైద్యులకు డాక్టర్ తాడివలస దేవరాజు కృతజ్ఞ తలు తెలిపారు. రోటరీ క్లబ్ క్షీరపురి చీరాల వారి సహకారంతో, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఆవరణలో, నిర్వహించిన ఉచిత షుగర్, మోకాళ్ళ నొప్పుల వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో 85మంది వైద్య సేవలు వినియోగించుకున్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ క్షీరపురి అధ్యక్ష్య, కార్యదర్శులు నన్నపనేని రామకృష్ణ, బాచిన నాగ మల్లేశ్వరరావు, డాక్టర్ విజయ్ కుమార్, రావి వెంకట రమణ, హాస్పిటల్ జనరల్ మేనేజర్ తాడివలస సురేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

**సంపాదకీయం**

సోమవారం 28, ఆగష్టు 2023

# నవ భారతానికి దారిదీపం

భారతదేశము భాగ్యసీమరా/ఖనిజ సంపదకు కొదువ లేదురా/బంగరు పంటల భూములున్నయి/సావులేని మరి జీవనదులురా../అంగట్లోనా అన్ని ఉన్నయి/అల్లుని నోట్లో శని ఉన్నట్టు/సకల సంపదలు గల్ల దేశమున దరిద్రమెట్లుందో నాయన.. దరిద్రమెట్లుందో నాయన. ఈ పాట 1972లో ప్రజా యుద్ధనౌక గద్దర్ నోటి వెంట వెలువడినప్పుడు దేశం దద్దరిల్లింది. ఏం కొనేటట్టు లేదు.. ఏం తినేటట్లు లేదు నాగులో నాగన్న.. ధరల మీద ధరలు ఎక్కవట్టె నాగులో నాగన్న.. స్వతంత్ర భారత రజతోత్సవాల కాలంలో ఈ పాట దేశ ఆర్థిక, సామాజిక స్థితిగతులను చిత్రిక పట్టి ఎత్తి చూపింది. నేడు వజ్రోత్సవాలు ముగుస్తున్న తరుణంలోనూ అవే పాటలు ఇంకా పాడుకోవాల్సి రావడం.. సమకాలీన పరిస్థితులకు సరిపోలడమూ ఇక్కడ వైచిత్ర్యం, అత్యంత విషాదకరం.ఇన్నేండ్ల స్వతంత్ర భారత ప్రస్థానం సాధించిదేమిటి? పయనిస్తున్న మార్గం ఏమిటి? అనుసరిస్తున్న అభివృద్ధి విధానం ఏమిటి? ఎన్ని పంచవర్ష ప్రణాళికలు.. గరీబీ హఠావో నినాదం.. 20 సూత్రాలు.. మరెన్ని పథకాలు. ఎందరో ఢిల్లీ గద్దెనెక్కారు.. మరెందరో దిగిపోయారు. కానీ దేశంలో ఆశించిన మార్పు రాకపోవడం శోచనీయం. స్వాతంత్ర్య ఫలాలు అట్టడుగు వర్గాలకు అందకపోవడమే బాధాకరం. ఇప్పటికీ ఏటికేడు రెట్టింపవుతున్న రైతుల ఆత్మహత్యలు.. మద్దతు ధర కోసం ఢిల్లీకి కొనసాగుతున్న అన్నదాతల లాంగ్‌మార్చ్‌లు.. పట్టణాలకు పెరుగుతున్న వలసలు.. కనీస వసతులు కరువైన బీమారు రాష్ట్రాలు. వానాకాలంలో వరదలు.. ఎండాకాలంలో తాగునీటి కటకటలు. తరుగుతున్న ఎగుమతులు.. పెరుగుతున్న దిగుమతులు. దిగజారుతున్న అభివృద్ధి సూచికలు.. ఎగబాగుతున్న ధరలు.. పాతాళానికి పడిపోతున్న ఆదాయాలు. విస్మృతిలోకి జారుతున్న జాతులు.. విస్మరణకు గురవుతున్న సగటు భారతీయుడి ఆకాంక్షలు. ఒక్కమాటలో చెప్పాలంటే రజతోత్సవాల నాడు స్వయం సమృద్ధిగా ఉన్న దేశం వజ్రోత్సవాల నాటికి పరాధీనతకు గురవడమే అత్యంత విచారకరం. ఆలోచించాల్సిన అంశం. "తాగబోతే నీళ్లు లేవు తుమ్మెదాలో/తడిగొంతులారిపాయె తుమ్మెదాలో/రాక రాక నల్ల వస్తే తుమ్మెదాలో/ఒక్క బిందె నిండదాయె తుమ్మెదాలో.. తలాపునా పారుతుంది గోదారి.. నీ చేను.. నీ చెలక ఎడారి.. పల్లె పల్లెనా పల్లేర్లు మొలిసె తెలంగాణలోనా.. మన పంట చేలలోనా.. అమ్మా తెలంగాణమా ఆకలి కేకల గానమా.. నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు.. వాగు ఎండిపాయెరో.. పెద్దవాగు తడి పేగు ఎండిపాయెరో.. ఇలా ఎన్నో.. ఎన్నెన్నో.. తెలంగాణ ఏర్పాటు ముందు వరకూ తెలంగాణ జన దీనజీవన స్థితిగతులను.. మన్నుకొట్టుకుపోయిన ఊళ్లను.. మనుషులను.. అక్షరబద్ధం చేసిన పాటలు ఎన్నో. తెలంగాణ దుఃఖాన్ని.. కష్టాన్ని.. నష్టాన్ని దర్పణం పట్టినవి మరెన్నో. తెలంగాణ వలపోతలను.. తలపోతలను ఎలుగెత్తి నినదించినవి ఎన్నెన్నో పాటలు. రెండు దశాబ్దాల క్రితం, ఉద్యమ కాలంలో పాడుకున్న ఆ పాటలన్నీ నేటి తెలంగాణ జలజీవన దృశ్యాలకు పూర్తి విరుద్ధమైనవిగా నిలువడం ముదావహం. ఆ పాటలన్నింటికీ ఇప్పుడు కాలం చెల్లింది. కాదు కాదు స్వరాష్ట్రం తెలంగాణే ఆ పాటల ఔచిత్యాన్ని తుడిచేసింది. ఆ రాతలను చెరిపేసింది. జీవన దృశ్యాలను మార్చేసింది. ఇది 9 ఏండ్ల స్వరాష్ట్రం తెలంగాణ సాధించిన విజయం. ఆసేతుహిమాచలం కోరుకుంటున్న అభివృద్ధి విధానం.మండుటెండల్లో తడలు గొడుతున్న చెరువులు.. ఊటలు జాలువారుతున్న వాగులు.. కనుచూపు మేర తలలూపుతున్న పచ్చని పైర్లు.. ధాన్యపు రాశులు.. సొంత ఊళ్లకు చేరుతున్న వలస జీవులు.. ప్రగతి వికాసం పొందుతున్న పల్లెలు.. పెరుగుతున్న జీవన ప్రమాణాలు. నాటి, నేటి తెలంగాణలో స్పష్టమైన మార్పులకు సజీవ సాక్ష్యాలు. అభివృద్ధి సూచికలు.. వరిస్తున్న అవార్డులే అందుకు తార్కాణాలు. 77 ఏండ్ల స్వతంత్ర పాలనలో భారతావని స్వయం సమృద్ధి దశ నుంచి నానాటికీ పరాధీనతలోకి జారిపోతుండగా, 9 ఏండ్ల స్వరాష్ట్రం తెలంగాణ పరాధీనత నుంచి స్వయం సమృద్ధి దిశగా ఎదుగుతుండటం గమనార్హం. మరి ఎందుకీ వ్యత్యాసం? ఎక్కడుంది లోపం? ఎవరిదీ పాపం? తెలంగాణ పాలనా విధానాల్లో ఉన్నదేమిటి? భారత ఏలికల్లో లోపించిందేమిటి? అనుసరిస్తున్న అభివృద్ధి విధానాల్లో, అమలు చేస్తున్న వ్యూహాల్లో ఎందుకింత వైరుధ్యం? ఇదీ నేడు సగటు భారతీయ పౌరుడి ఆవేదన, ఆలోచన, ఆక్రోశం. వీటి గురించి ఇప్పుడు తప్పక చర్చించుకోవాలి. అంతేకాదు అందుకు కారణాలు కూడా సుస్పష్టం. ఢిల్లీ ఏలికలది గాలివాటు గమనం! ఇప్పటికీ దేశంలో పేదరికాన్ని అంచనా వేయడానికి సహేతుకమైన ఒక కొలమానం లేదనే సంగతి భారత పాలకుల తీరుతెన్నులకు అద్దం పడుతున్నది. ఓట్ల రాజకీయం, సీట్ల పంపకాలు, కూటములు, ఓటములు, గెలుపులు తప్ప మరేదీ పట్టని వైనం. ఒక నిర్దిష్టమైన అభివృద్ధి విధానం, దేశ ప్రగతిపై పట్టింపులేనితనం. పార్టీలు వేరైనా.. జెండాలు వేరైనా అనుసరిస్తున్న పాలనా విధానాలు ఒక్కటే. దేశ భౌగోళిక, సామాజిక, ఆర్థిక పరిస్థితులకు అనుగుణమైన, ప్రయోజనకరమైన, ప్రగతి కారకమైన విధానాలను విస్మరించడమే ప్రస్తుత దుస్థితికి కారణం. ప్రగతికి ఊతమిచ్చే మౌలిక వసతుల కల్పనను పూర్తిగా పక్కన పెట్టడం, కార్పొరేట్ అనుకూల విధానాలను అమలు చేస్తుండటం, ప్రైవేటీకరణ పంథాలో పయనించడం, ఆధునిక పోటీ ప్రపంచానికి అనుగుణమైన సంస్కరణలను చేపట్టకపోవడమే దేశ ప్రగతి కుంగుబాటుకు కారణమనేది సత్యం.మరి తెలంగాణ చేసిందేమిటి? తెలంగాణే కాదు ఏ రాష్ట్రమైనా, దేశమైనా, ఏ రంగమైనా ఎదగాలంటే మొదట ఆ రాష్ట్రంలో ఉత్పత్తి పెరగాలి. ఉత్పత్తి అనేదే సమస్త రంగాల అభివృద్ధికి, అవకాశాలకు పునాది. మరి ఉత్పత్తికి ప్రధానమైంది జలవనరులు. దీన్ని అర్థం చేసుకుని అమలు చేస్తే చాలు అభివృద్ధి సాగిపోతుంటుంది. ఒకనాడు ఆ నీటి వనరులు లేకపోవడం వల్లే తెలంగాణ వాకిలి పొక్కిలైంది. ఇది తెలంగాణకు స్వానుభవ పాఠం.అందుకే తెలంగాణ తన భౌగోళిక, సామాజిక, సాంస్కృతిక జీవన విధానానికి అనుగుణమైన అభివృద్ధి విధానాన్ని ఎంచుకున్నది. విభిన్న ఆలోచనలతో, పోటీ ప్రపంచానికి అవసరమైన సంస్కరణలకు శ్రీకారం చుడుతున్నది. వ్యవసాయిక రాష్ట్రాన్ని ఆ రంగం ద్వారానే అభివృద్ధి చేసే విధానాలను అమలు చేస్తున్నది. అందుకు అవసరమైన మౌలిక రంగాల్లో ఈ 9 ఏండ్ల కాలంలో భారీగా పెట్టుబడులు పెట్టింది, పెడుతూనే ఉంది. ప్రాజెక్టులకు తొలి ప్రాధాన్యం ఇస్తూ నీటి వనరులను ఒడిసిపడుతున్నది. ఫలితంగానే రాష్ట్రంలో ఉత్పత్తి పెరిగింది. తద్వారా ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయి. ఆదాయాలు పెరిగి ప్రజల కొనుగోలు శక్తి పెరిగింది. అంతిమంగా అది రాష్ట్ర పురోగమనానికి బాటలు వేస్తున్నది. పారిశ్రామిక రంగం విస్తరణకూ దోహదపడుతున్నది. సమస్త రంగాలు పునర్వికాసం పొందుతుండటం గమనార్హం. అంతేకాదు తెలంగాణ జాతిలో నిద్రాణమై ఉన్న శక్తులన్నింటినీ చైతన్యీకరించింది. కిందిస్థాయి ప్రజల ఆకాంక్షలకు అనుగుణమైన పథకాలను, అభివృద్ధి విధానాలను అమలు చేస్తున్నది. సంపద పెంచుతూ, సబ్బండ వర్గాలకు సమంగా పంచుతూ, అభివృద్ధిలో భాగస్వాములను చేస్తూ ముందుకు సాగుతూ సత్ఫలితాలను సాధిస్తున్నది.

# 'నెహ్రూ-ఎల్విన్ ఒప్పందం, క్రైస్తవ ఈశాన్యం'




'క్రైస్తవ ధర్మ ప్రచారకుడు వెరియర్ ఎల్విన్‌తో నెహ్రూ ఒక ఒప్పందానికి వచ్చారు. దాని ప్రకారం హిందూ సాధువులు నాగాలాండ్‌కు వెళ్లడాన్ని నిషేధించారు. పర్యవసానమేమిటి? నాగభూమిలో క్రైస్తవ జనాభా పెరిగిపోయింది. ఇప్పుడు నాగాలాండ్ జనాభాలో 88 శాతం మంది క్రైస్తవులే. ఇదంతా నెహ్రూ పాలనలోనే సంభవించింది'. ఈ ఏడాది మేలో మణిపూర్‌లో జాతుల ఘర్షణ ప్రజ్వరిల్లిన అనంతరం సామాజిక మాధ్యమాలలో వైరల్ అయిన వ్యాఖ్య అది. అది వాస్తవమేనా అని పలువురు నన్ను ప్రశ్నించారు. వెరియర్ ఎల్విన్ జీవిత చరిత్ర కారుడిగా పై వాదనలోని సత్యాన్ని నిగ్గు తేల్చవలసిన బాధ్యత నాపై ఉన్నది. నిజమేమిటో నిర్ధారించాలని కోరుతూ లేఖలు రాసిన ఎంతో మందికి నేను ఇలా సమాధానమిచ్చాను: 'స్వాతంత్ర్యానంతరం ఇతర రాష్ట్రాల వారు నాగాలాండ్‌కు వెళ్లడాన్ని నిరుత్సాహపరిచారు. మన స్వాతంత్ర్యం తొలినాళ్లలో నాగాలాండ్‌లో వేర్పాటువాద కార్యకలాపాలు ఉధృతమవడం వల్లే ఆ రాష్ట్రాన్ని సందర్శించడంపై ఆంక్షలు విధించడం జరిగింది. అంతేగాని నాగాలాండ్, ఆ మాటకొస్తే ఈశాన్య భారతానికి సంబంధించిన ఏ విషయంపైన అయినా సరే 'నెహ్రూ – ఎల్విన్ ఒప్పందం' అంటూ ఏమీ లేదు. నిజానికి నెహ్రూ, ఎల్విన్‌లు పుట్టడానికి చాలా కాలం ముందునుంచీ నాగా కొండ ప్రాంతాలలో క్రైస్తవ ధర్మ ప్రచారకులు క్రియాశీలంగా ఉన్నారు.. ఎల్విన్ అయితే క్రైస్తవ ధర్మప్రచారకుల చిత్త శుద్ధిని సంశయించారు. అలాగే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కార్యకలాపాలనూ ఆయన గర్హించారు. గిరిజనులు హిందూ లేదా క్రైస్తవ మతంలోకి మారకుండా, తమ సొంత విశ్వాసాలు, ఆచారాలకు కట్టుబడి ఉండాలని ఎల్విన్ ప్రగాఢంగా ఆకాంక్షించారు'.

సామాజిక మాధ్యమాలలో ప్రచారమవుతున్న అసత్యాలను ఖండించి, సత్య నిర్ధారణ చేసేందుకు నేను సాధారణంగా ఈ కాలమ్‌ను ఉపయోగించుకోను. వెరియర్ ఎల్విన్ విషయంలో మాత్రమే ఆ ఆనవాయితీకి మినహాయింపు నిస్తున్నాను. ఇందుకు మూడు కారణాలు ఉన్నాయి. అవి: పైన ప్రస్తావించిన ఒప్పందాన్ని ఆమోదించేలా నెహ్రూను ఎల్విన్ బలవంతం చేశాడనే కాకుండా ఇంకా అనేకానేక అసత్యాలు ఆన్‌లైన్ జగత్తులో ప్రచారమవుతున్నాయి. అసలు ఈశాన్య భారత రాష్ట్రాలలో క్రైస్తవ మత వ్యాప్తి మరింతగా జరగడానికి ఎల్విన్నే ప్రధాన కారకుడని, తత్కారణంగా మణిపూర్‌లో హిందూ మెయితీలు, క్రైస్తవ కుకీల మధ్య ప్రస్తుత హింసాత్మక ఘర్షణలకు ఆయనే ఒక విధంగా బాధ్యుడని కూడా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయిబీ రెండు– కీర్తిశేషుడు అయిన ఎల్విన్‌ను అపఖ్యాతిపాలు చేయడానికి హిందూ మితవాద సంస్థల కార్యకర్తలే కాకుండా ఏకంగా అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ఆయనపై నిరాధార నిందలు మోపడానికి ప్రయత్నించడం కూడా నన్నీ వ్యాసరచనకు పురిగొల్పిందిబీ మూడు– హిందూత్వ మినహా ఏ భావజాలాన్నీ బీజేపీ అంగీకరించదు కదా. ఎల్విన్ అందుకు భిన్నంగా పక్షపాతం లేకుండా అన్ని మతాలను సమదృష్టితో ఆదరించిన విశాల హృదయుడు. నిజానికి గిరిజన సంస్కృతి పట్ల ప్రగాఢ సానుభూతితో తన సొంత క్రైస్తవ ధర్మాన్ని కూడా ఆయన విడనాడారు.హిమంత శర్మ ఆరోపణలను పరిశీలించే ముందు, ఎల్విన్ గురించి క్లుప్తంగా తెలియజేస్తాను. 1902లో జన్మించిన వెరియర్ ఎల్విన్ ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యాభ్యాసం చేశారు. భారతదేశంలో క్రైస్తవానికి స్వదేశీ స్వభావాన్ని సంతరింపచేసేందుకై 1927లో మన దేశానికి వచ్చారు. మహాత్మాగాంధీ స్ఫూర్తితో చర్చ్ విధుల నుంచి నిష్క్రమించి మధ్య భారతదేశంలోని ఆదివాసీల సంక్షేమ సాధనకు అంకితమయ్యారు. 1930, 1940 దశకాలలో ఆదివాసుల జీవనవిధానాలు, జానపద గాథలు, కళా సంప్రదాయాలపై ఆయన మౌలిక, పథ నిర్దేశక అధ్యయనాలు నిర్వహించారు. స్వాతంత్ర్యానంతరం ఆయన భారతదేశ పౌరసత్వాన్ని స్వీకరించారు. 1954లో నార్త్ ఈస్ట్ ఫ్రాంటియర్ ఏజెన్సీ (నేటి అరుణాచల్‌ప్రదేశ్)లో భారత ప్రభుత్వానికి సలహాదారుగా నియమితులయ్యారు. మానవ జాతుల అధ్యయనంలో ఎల్విన్ అపార వైదుష్యం, అనుభవం ఆ సరిహద్దు రాష్ట్రంలోని భిన్న ఆదివాసీ తెగల మధ్య సామరస్యాన్ని నెలకొలిపేందుకు తోడ్పడగలదని భారత ప్రభుత్వం భావించింది. ప్రభుత్వ అభిమతాన్ని ఆయన నెరవేర్చారు. భూమి, అడవులపై ఆదివాసీల హక్కులను కాపాడేందుకు ఎల్విన్, ఆయన సహచరులు చాలా కృషి చేశారు. వివిధ గిరిజన తెగల మధ్య అనుసంధాన భాషగా హిందీని ప్రోత్సహించారు. హిందూ, క్రైస్తవ మత ప్రచారకులను దూరంగా ఉంచారు. అరుణాచల్‌లో శాంతి సామరస్యాలు వర్ధిల్లేందుకు ఎల్విన్ కృషి విశేషంగా తోడ్పడింది. వెరియర్ ఎల్విన్ 1964 ఫిబ్రవరిలో మరణించారు. ఇంచుమించు ఆరు దశాబ్దాలకు 11 ఆగస్టు 2023న అసోం ముఖ్యమంత్రి హిమంత శర్మ న్యూఢిల్లీ నుంచి వెలువడే ఒక ఆంగ్ల దినపత్రికలో ఒక వ్యాసం రాశారు. అందులో ఇలా ఉంది: 'పండిట్ నెహ్రూ ఒక యూరోపియన్ దేశస్థుడిని ఈశాన్య భారత రాష్ట్రాలలో తన తొలి సలహాదారుగా నియమించుకున్నారు. అసోంలో చమురు నిక్షేపాలను కనుగొన్నప్పటికీ అక్కడ చమురు శుద్ధి కర్మాగారం ఏర్పాటుకు నెహ్రూ అనుమతించకపోవడానికి ఆ యూరోపియన్ దేశస్థుడే కారకుడా? ఆ యూరోపియన్ దేశస్థుడి సలహాపైనే గోపీనాథ్ బోర్డోలాయ్‌కి 'భారతరత్న' పురస్కారాన్ని ప్రకటించేందుకు నెహ్రూ ప్రభుత్వం నిరాకరించిందా?', ఇంతకూ ఆ యూరోపియన్ దేశస్థుడి పేరు ఏమిటో శర్మ వెల్లడించలేదు. ఈ వ్యాసం వెలువడడానికి మూడు రోజుల ముందు ట్విటర్‌లో ఒక వ్యాఖ్యను శర్మ పోస్ట్ చేశారు: 'ఈశాన్య భారత వ్యవహారాలపై ప్రభుత్వానికి సలహా ఇచ్చేందుకు యూరోప్‌లో జన్మించిన వెరియర్ ఎల్విన్‌ను నెహ్రూ నియమించారు. ఇదుగో, ఆ నియామకం నుంచే ఈశాన్య భారతంలో కాంగ్రెస్ మహాపరాధాలు ప్రారంభమయ్యాయి'. వాస్తవమేమిటి? నార్త్ ఈస్ట్రన్ ఫ్రాంటియర్ ఏజెన్సీ ప్రభుత్వానికి సలహాదారుగామాత్రమే ఎల్విన్ నియమితుడయ్యారు. మరే ఇతర ఈశాన్య రాష్ట్ర పాలనలోనూ ఆయనకు ఎటువంటి బాధ్యతలను అప్పగించలేదు. నాగాలాండ్‌లోగానీ, మణిపూర్‌లోగానీ, మరీ ముఖ్యంగా అసోంలో గానీ ఆదివాసీల వ్యవహారాలతో ఎల్విన్‌కు ఎటువంటి సంబంధం లేదు. అయినా ఎల్విన్ అసోంకు చమురు శుద్ధి కర్మాగారం రాకుండా చేశాడని, గోపీనాథ్ బోర్డోలాయ్‌కి భారతరత్న పురస్కారం దక్కకుండా చేశాడని, అసలు ఈశాన్య భారతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసిన తప్పులు అన్నిటికీ ఆయనే బాధ్యుడు అన్నట్టుగా ముఖ్యమంత్రి హిమంత శర్మ ఆక్రోశించారు.సరే, శర్మ ఆరోపణల సందర్భాన్ని కూడా మనం పరిగణనలోకి తీసుకోవల్సిన అవసరమున్నది. మణిపూర్‌లో గత మూడు నెలలుగా జాతుల ఘర్షణ అడ్డు అదుపు లేకుండా చెలరేగుతోంది. అదొక అంతర్యుద్ధమే అన్నా సత్య దూరంకాదు. అయినా ఆ సంక్షోభానికి కనుచూపు మేరలో పరిష్కారం కనిపించడం లేదు. ఎడతెగని అల్లర్లు, హింసాకాండలో వేలాది కుటుంబాలు ఆస్తులు, ఆప్తులను కోల్పోతున్నాయి. మణిపూర్ పరిణామాల ప్రభావం పొరుగు రాష్ట్రాలు అయిన మిజోరం, నాగాలాండ్, మేఘాలయలపై కూడా తీవ్రంగా ఉన్నది. ఆ రాష్ట్రాలలో కూడా జాతుల ఘర్షణ మహోధృతంగా ప్రజ్వరిల్లే ప్రమాదం ఎంతైనా ఉన్నది. మణిపూర్‌లోనూ, ఇతర ఈశాన్య రాష్ట్రాలలోనూ నెలకొనివున్న, మరింతగా పెచ్చరిల్లుతున్న విషమ పరిస్థితులకు బాధ్యత ఎవరిది? 'డబుల్ ఇంజిన్ సర్కార్'దేనని నిశ్చితంగా చెప్పి తీరాలి. మణిపూర్‌లో హింసాత్మక ఘర్షణలకు బాధ్యత చాలవరకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, కేంద్ర హోం శాఖ మంత్రి, ప్రధానమంత్రిదే ననడంలో సందేహం లేదు. ఈ ముగ్గురు వ్యక్తులతో పాటు ఈశాన్య భారత రాష్ట్రాలలో బీజేపీ అగ్రగామినేతగా వెలుగొందుతున్న అసోం ముఖ్యమంత్రి కూడా ఆ విషమ పరిస్థితులకు బాధ్యత వహించాల్సివున్నది. అయినా మణిపూర్ విషాదంలో తన బాధ్యత, తన పార్టీ బాధ్యతను కప్పిపుచ్చేందుకు ఆయన పూనుకున్నారు. అందులో భాగంగానే, ఏనాడో మరణించిన వ్యక్తుల గురించి, సుదూర గతంలో సంభవించిన సంఘటనల గురించి మనం మాట్లాడుకునేలా చేసేందుకు హిమంత శర్మ ప్రయత్నిస్తున్నారు. వెరియర్ ఎల్విన్ జీవిత కథ రాసిన రచయితగా నేను, ఏనాడో కీర్తిశేషుడు అయిన ఆ వ్యక్తిపై మతవాదుల ఆరోపణల పట్ల మౌనంగా ఉండలేను. ఎల్విన్ తన మత విశ్వాసాలను వదులుకుని, మతపరమైన బహుళతావాదాన్ని సమాదరంతో స్వీకరించిన ఉదాత్తుడు. మరి ఎల్విన్‌పై నిందలు వేస్తున్నవారు ఆయన విశాల దృక్పథాన్ని అర్థం చేసుకోగలరా? సుదూర దేశంలో పుట్టి, పెరిగి ఈ దేశానికి వచ్చి, ఈ దేశ పౌరసత్వాన్ని స్వీకరించి, మన సమాజానికి ఎనలేని సేవలు అందించిన ఆ వ్యక్తి గొప్పదనాన్ని ఎందుకు గౌరవించలేకపోతున్నారు? ఎల్విన్ మహా మనీషి అని నేను చెప్పబోవడం లేదు. అయితే ఆదివాసుల జీవితాలలో వెలుగులు నింపేందుకు ఆయనచేసిన కృషికి శాశ్వత విలువ ఉన్నది. ఆయన మేధో వారసత్వం నేటి తరానికీ స్ఫూర్తిదాయకమైనదే. ఎల్విన్‌పై సమకాలికుల అభిప్రాయాలతో ఈ వ్యాసాన్ని ముగించదలిచాను. ప్రముఖ మానవ శాస్త్రవేత్త ఎస్‌సి దూబే ఇలా అన్నారు: 'ఎల్విన్ ఒక కవి, ఒక కళాకారుడు, ఒక తాత్వికుడు. ఆదివాసులపై పెద్ద పరిశోధనా సంస్థలు చేయలేని కృషిని ఆయన తానొక్కడే చేయగలిగారు. గిరిజనుల స్థితిగతులను మెరుగుపరిచేందుకు ఆయన కృషి ఇతోధికంగా తోడ్పడింది'. ఎల్విన్ చనిపోయినప్పుడు అమృత బజార్ పత్రిక తన సంపాదకీయంలో ఇలా ప్రస్తుతించింది: 'ఎల్విన్ మరణంతో భారత్ ఒక ప్రముఖ మానవశాస్త్రవేత్తను కోల్పోయింది. ఈ దేశాన్ని తమ సొంత దేశంగా చేసుకుని, భారతీయులతో పూర్తిగా కలిసిపోయిన ఉదారవాదులు అయిన ఇంగ్లీష్ వారిలో, బహుశా, చివరి వ్యక్తిని కూడా భారత్ కోల్పోయింది'. అదే దినపత్రికలో 'లిటిల్ థియేటర్ గ్రూప్' అనే సుప్రసిద్ధ బెంగాలీ నాటక సంస్థ 'భారతీయులలో ఉత్తముడు డాక్టర్ వెరియర్ ఎల్విన్' అని శ్రద్ధాంజలి ఘటించింది.

# మేఘం చెట్టు !!

పైన పెద్ద మేఘం !
కింద చిన్ని మొలక !
మొలకను చూస్తే
మేఘానికి పులకరింత
మరింతగా చినుకుల సంత
మబ్బు వాన వానగా
మొలక చుట్టూ పెద్ద మడుగు
వానమబ్బు మొక్కా రెండూ కలిసి
వృక్షంగా నీడలు నీడలు !
పెరుగుతుంటే మైదానం చాలటం లేదు
!
ఎక్కడి పక్షులైన ఈ వృక్షం పైనే టికానా
కొమ్మల పై గానా బజాన
విదేశీ పక్షులకు చెట్టు
గ్రీన్ కొమ్మ ఇచ్చేసింది !
ఎన్ని కొమ్మలో అన్ని గూళ్లు
గూళ్ల నిండా గుడ్లు
అంతా వృక్ష సంతానం
అందరికీ తల్లి చెట్టు
కనిపించే చెట్లన్నీ దిగివచ్చిన
నీటి మబ్బులే
ఒక వృక్షం పెరగాలంటే
ఎన్నెన్నో వాన కాలాల
మేఘాలు వేర్లు వేర్లుగా
మట్టిలోకి ఇంకి పోవాలి
ఔను ! మేఘం భూమి పై కురిస్తే
చెట్లు చెట్లుగా వనమౌతుంది
అందుకే మేఘాలు
సులభంగా దిగడానికి
ఆకాశం భూమి పైకి ఎప్పుడూ
వంగినట్లే ఉంటుంది



జారుడు బండలా !!

# చిన్న పరిశ్రమలకు చేయూత ఏదీ..!

(మొదటిపేజీ తరువాయి)

దేశంలో దాదాపు 11 కోట్ల మందికి పైగా కార్మికులు ఎంఎస్ఎంఇలపై ప్రత్యక్షంగా ఆధారపడి జీవిస్తున్నారు. జీడీపీలో ఈ రంగం దాదాపు 33 శాతం మద్దతును అందిస్తోంది. దేశంలోని మొత్తం శ్రామికశక్తిలో 23 శాతానికిపైగా ఉపాధిని కల్పిస్తోంది. ఇంత ప్రాధాన్యత కలిగిన ఎంఎస్ఎంఈలకు చేయూత ఇవ్వకుండా కేంద్రం కార్పొరేట్లకు దాసోహం అంటోంది. ఇవన్నీ పలు గణంకాలే స్పష్టం చేస్తున్నాయి.

**ఉద్యమ్ పోర్టల్.. ఉపసంహరణలు..**

ఎంఎస్ఎంఇల రిజిస్ట్రేషన్, ఆర్థిక మద్దతును అందించడానికి వీలుగా కేంద్రం 2020 జులైలో 'ఉద్యమ్ పోర్టల్'ను ప్రారంభించింది. ఇది ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ), వస్తు సేవల పన్ను నెట్‌వర్క్ (జీఎస్టీఎన్) తోనూ అనుసంధానమై ఉంటుంది. ఉద్యమ్ పోర్టల్ ప్రారంభం నుంచి ఇప్పటి వరకు దేశంలో దాదాపు 73,576 ఎంఎస్ఎంఈలు తమ రిజిస్ట్రేషన్లను రద్దు చేసుకున్నాయి. ఈ విషయాన్ని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఇ) శాఖ సహాయమంత్రి భాను ప్రతాప్‌సింగ్ వర్మ స్వయంగా రాజ్యసభకు లిఖితపూర్వంగా తెలిపిన విషయం. మంత్రి పేర్కొన్న వివరాల మేరకు.. మొత్తం 1,57,89,528 ఎంఎస్ఎంఇలు పోర్టల్‌లో నమోదయ్యాయి. ఇందులో దాదాపు 1,52,18,776 యూనిట్లు సూక్ష్మ, 4,60,858 చిన్న, 41,078 మధ్య తరహా పరిశ్రమలు ఉన్నాయి. ఇందులో రిజిస్టర్ అయిన ఆయా సంస్థలు కోట్లాది మంది శ్రమజీవులకి ఉపాధిని కల్పిస్తున్నాయి. ఎక్కువగా తయారీ, సేవా రంగాల్లోని ఈ సంస్థలు ఉన్నాయి. ఇవి మూలధన లభ్యత సవాళ్లను ఎదుర్కొంటున్నాయి.

ఉద్యమ్ పోర్టల్ నుంచి రిజిస్ట్రేషన్ల ఉపసంహరణలు ఆందోళన కలిగించే అంశం. ఇది స్వయంగా భారత ఎంఎస్ఎంఈ ఫోరమ్ ప్రెసిడెంట్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. కార్పొరేట్స్ చిన్న సంస్థలను తొక్కేసన్నూ ప్రమాదపుటంచులకు నెట్టేస్తున్నాయని ఆయన అన్నారు. ప్రభుత్వ పాలసీలు పెద్ద కంపెనీలకే అనుకూలంగా ఉన్నాయి. యూనిట్లు, యాజమాన్యంలో మార్పుకు తోడు ప్రభుత్వం నుంచి పెద్ద ప్రయోజనాలు లేవు. దీంతో అనేక సంస్థలు తమ రిజిస్ట్రేషన్లు రద్దు చేసుకుంటున్నాయి. ఈ మేరకు ప్రైమస్ పార్ట్‌నర్స్ కో ఫౌండర్ కనిష్క్ మహేశ్వరి చెప్పారు. సమస్యలను గుర్తించి, ఈ రంగాన్ని అభివృద్ధి చేయడానికి నిర్దిష్ట జోక్యం చాలా అవసరమని ఆమె అంటున్నారు.

**వివిధ రాష్ట్రాల్లో రద్దుల పరంపర..**

ఎంఎస్ఎంఇలు అధికంగా రద్దు, ఉపసంహరించుకున్న వాటిలో మహారాష్ట్ర టాప్‌లో ఉంది. ఆ రాష్ట్రం నుంచి 17,574, తమిళనాడు 6,570, ఉత్తరప్రదేశ్ 6,265, గుజరాత్ 6,115, రాజస్థాన్ 5,260 చొప్పున లైసెన్స్‌లు రద్దయ్యాయి. ఎంఎస్ఎంఇలు పెద్ద సంస్థల డిమాండ్లను తీర్చడానికి నిరాకరిస్తే.. వాటితో కలిసి పనిచేయమని బెదిరిస్తున్నాయి. 2022-23 బడ్జెట్‌లో మోడీ సర్కార్ ఎంఎస్ఎంఈ రంగానికి దాదాపు రూ.22,140 కోట్ల కేటాయింపులు చేసింది. గత ఏడాదితో పోల్చితే 42 శాతం అదనం అయినప్పటికీ.. వాటిని వ్యయం చేయడంలో, మద్దతును అందించడంలో కేంద్రం పూర్తిగా విఫలమైంది.

సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ఈ ఏడాది కష్టతరమైన సంవత్సరమని కేంద్రమే పేర్కొంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 10,655 సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు మూతపడ్డాయి. గడిచిన నాలుగేళ్లలో ఇది అత్యధికం. రాజ్యసభలో అడిగిన ప్రశ్నకు సమాధానంగా కేంద్రమే ఈ డేటా వెల్లడించింది. 2021-22లో ఈ సంఖ్య 6,222 పరిశ్రమలు మూతపడగా, 2020-21లో 175 పరిశ్రమలు, 2019-20లో 400 పరిశ్రమలు మూతపడినట్లు తెలిపింది.

మన దేశంలోని ఎంఎస్ఎంఈలపై ఆర్థికవేత్తలు కొంతకాలంగా ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. పెద్ద నోట్ల రద్దు, జిఎస్‌టిలతో పాటు కరోనా మహమ్మారి, లాక్‌డౌన్‌తో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు కుదేలయ్యాయి. ఆ తర్వాత సర్కార్ల ప్రకటించిన ప్యాకేజీలు కార్పొరేట్లు తన్నుకుపోవడం.. చిన్న పరిశ్రమలకు సరైన ప్రోత్సాహకాలు లేకపోవడం మరింతగా ఈ రంగం కునారిల్లిపోవడానికి దారితీసింది.

**పేర్లు గొప్ప.. ఆచరణ దిబ్బ..**

'మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్ అభియాన్' అంటూ కేంద్రం చెప్తున్న పేర్లు చెప్పడానికి, వినడానికి చాలా గొప్పగా ఉన్నాయి. కానీ మనదేశంలో చిన్నపరిశ్రమలని ప్రోత్సహించడంలో ఇవి ఏమేరకు తోడ్పడ్డాయి అంటే.. ఆచరణే అందుకు గీటురాయి. చిన్నపరిశ్రమలు అవసరమంటూనే.. కార్పొరేట్లకు పెద్దఎత్తున రాయితీలు ఇస్తున్నాయి ప్రభుత్వాలు. ఈ నిర్ణయమే ప్రతికూల ఫలితాలు ఇచ్చిందనడంలో ఎలాంటి సందేహం లేదు. అనేక పరిశ్రమలు మూతపడిపోవడమే అందుకు నిలువెత్తు నిదర్శనం.

**ఉత్పత్తుల మార్కెటింగ్ కీలకం..**

మనలాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో మార్కెటింగ్ కష్టతరమైనప్పటికీ, క్లిష్టమైనది. చిన్న తరహా పరిశ్రమలు చాలా ముఖ్యమైనవి. వాటి వృద్ధి దేశ ఆర్థికవ్యవస్థ యొక్క సమతుల్య విస్తరణతో ముడిపడి ఉంటుంది. చిన్న, మధ్యస్థ, పెద్దస్థాయి వ్యాపారాల విజయం.. వారు తమ ఉత్పత్తులను అత్యంత పోటీ మార్కెట్‌లలో ఎంత బాగా విక్రయిస్తారనే దానిపై ఆధారపడి ఉంటుంది. అధికస్థాయి ఆదాయం, వినియోగం, ఉపాధి, ఇవన్నీ ప్రజల జీవన ప్రమాణాలను పెంచుతాయి. మార్కెటింగ్‌కు పారిశ్రామిక వేత్తలు, ప్రత్యేకించి చిన్నస్థాయి రంగంలో ఉన్నవారు మాత్రమే కాకుండా, ప్లానర్లు, ఆర్థికవేత్తల నుండీ ఎక్కువ శ్రద్ధ అవసరం. ఒక సర్వేలో 76% చిన్న తరహా యూనిట్లకు మార్కెటింగ్ సమస్యలు ఉన్నాయని తేలింది. మార్కెటింగ్ మిక్స్‌కు సంబంధించిన అన్ని సవాళ్లూ ఈ విభాగంలో విశ్లేషించాల్సి ఉంది. సాధారణంగా మార్కెట్ శక్తులు సమర్థత, ఉత్పాదకత, పోటీతత్వం ద్వారా మార్గనిర్దేశం చేయబడతాయి. ప్రస్తుత సరళీకరణ, ప్రపంచీకరణ కాలంలో ఇది ప్రత్యేకంగా వర్తిస్తుంది. గ్లోబల్ సందర్భంలో మార్కెటింగ్ విధులను సంతృప్తికరంగా, విజయవంతంగా నిర్వహించడం చిన్న పరిశ్రమల అభివృద్ధికి కీలకమైన సవాలు.

సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల రంగం తరచూ దేశాలకు ఆర్థిక వృద్ధి ఇంజిన్‌గా ప్రశంసించబడింది. ఎందుకంటే ఇది తక్కువ మూలధన వ్యయంతో పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను అందించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. అదే సమయంలో గ్రామీణ, వెనుకబడిన వర్గాలనూ మెరుగుపరుస్తుంది. పారిశ్రామికీకరణ ద్వారా జాతీయ ఆదాయం, సంపద యొక్క మరింత సమానమైన పంపిణీ ఫలితంగా ఎంఎస్ఎంఇలు పెద్ద పరిశ్రమలకు మద్దతునిచ్చే సహాయక యూనిట్లుగా పనిచేస్తాయి. పేదరికాన్ని తగ్గించడంలో, ఎగుమతులను పెంచడంలో, మొత్తం సామాజిక-ఆర్థికాభివృద్ధికి దోహదం చేయడంలో భారీ సామర్థ్యాన్ని ఇవి కలిగి ఉన్నాయి.



**దేశానికే రోల్ మోడల్.. కేరళ**

కేరళలో ఎనిమిది నెలల్లోనే లక్ష ఎంఎస్ఎంఇలు దిశగా అప్రతిహతంగా ముందుకు వెళుతోంది. ఈ మేరకు కేరళ పారిశ్రామిక విధానాన్ని కేంద్రం సైతం ప్రశంసించింది. దేశంలోనే అత్యుత్తమ విధానంగా కేరళ గుర్తింపు పొందింది. ఈ విధానంతో కేరళలో కొత్తగా 2,56,140 మందికి ఉద్యోగాలు లభించాయి. కేరళ పరిశ్రమల శాఖ ఒక్క ఏడాదిలోనే లక్ష సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఇ) లను స్థాపించి, కేంద్ర ప్రభుత్వ ప్రశంసలు పొందింది. రాష్ట్ర ప్రధానకార్యదర్శుల జాతీయ సదస్సులో కేంద్రం కేరళలోని పరిశ్రమల శాఖ వ్యవస్థాపక సంవత్సర పథకాన్ని దేశంలోనే అత్యుత్తమ విధానంగా ప్రధాని మోడీనే స్వయంగా పేర్కొన్నారు. ఈ ఏడాది, మార్చి 30న కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఇయర్‌ను ప్రారంభించారు. లక్ష ఎంఎస్ఎంఇలను ఏడాదిలో ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్ణయించగా, నవంబర్ నాటికే అంటే ఎనిమిది నెలల్లోనే ఆ లక్ష్యాన్ని పూర్తిచేసి, దేశంలోనే ఆదర్శవంతంగా నిలిచారు.

ఏప్రిల్‌లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు నవంబర్‌లోనే పూర్తయ్యింది. ఇది మనదేశంలో కొత్త చరిత్రని కేరళ పరిశ్రమల శాఖ మంత్రి పి.రాజీవ్ పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, కొత్తగా మహిళలను భాగస్వామ్యం చేయడం ద్వారా ఏడాది పూర్తికాకుండానే 1,01,353 సంస్థలు ప్రారంభమయ్యాయని అన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా కేరళలో రూ.6,282 కోట్ల పెట్టుబడులు వచ్చాయని రాజీవ్ చెప్పారు. దీనివల్ల 2,20,500 మందికి ఉపాధి లభించింది. ప్రాజెక్ట్ ప్రారంభించిన 235 రోజుల తర్వాత ఈ ఘనత సాధించినట్లు కేంద్రం గుర్తించి, నివేదికలో ప్రత్యేకంగా పేర్కొంది. లక్ష్యం పూర్తయిన రోజు నాటికి ఉన్న సమాచారం ప్రకారం వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో అత్యధికంగా 40,622 మంది ఉపాధి పొందారు. 16,129 ఎంటర్‌ప్రైజెస్ ప్రారంభించడం ద్వారా రూ.963.68 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఆ తరువాత గార్మెంట్స్, టెక్స్‌టైల్స్ రంగంలో 22,312 ఉద్యోగాలు వచ్చాయి. ఈ రంగంలో 10,743 ఎంటర్‌ప్రైజెస్, రూ.474 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ రంగంలో 7,454 ఉద్యోగాలు, 4,014 ఎంటర్‌ప్రైజెస్, రూ. 241 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. సేవా రంగంలో 7,048 ఎంటర్‌ప్రైజెస్ రిజిస్టర్ అయ్యాయి. ఈ రంగంలో రూ.428 కోట్ల పెట్టుబడులు, 16,156 ఉద్యోగాలు లభించాయి.

వ్యాపార రంగంలో అత్యధిక ఉద్యోగాలు వచ్చాయి. 54,108 ఉద్యోగాలు కల్పించడానికి 29,428 ఎంటర్‌ప్రైజెస్, రూ.1,652 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. మొత్తంగా కొత్తగా రూపొందించిన పారిశ్రామిక విధానం అంచనా ప్రకారం ఇప్పటివరకు రూ. 7,261.54 కోట్ల డిపాజిట్లు ఉన్నాయి. 1,18,509 సంస్థల ఏర్పాటు ద్వారా 2,56,140 ఉద్యోగాలు కొత్తగా వచ్చాయి. స్థానిక ప్రభుత్వ స్థాయిలో లక్ష ఎంటర్‌ప్రైజెస్ ప్రారంభించడానికి సంబంధించిన కార్యకలాపాలను నిర్వహించడానికి అన్ని స్థానిక సంస్థలలో 1,153 మంది వృత్తిపరంగా అర్హత కలిగినవారిని నియమించారు.

**ముందస్తు ప్రణాళికతోనే..**

ఎంఎస్ఎంఇ, నాన్-ఎంఎస్ఎంఈలకూ చేయూతనిచ్చేలా కేరళ పారిశ్రామిక విధానం కొత్త ముసాయిదా పేర్కొంది. కేబినెట్ పరిశీలన చేసిన తర్వాత కొత్త పారిశ్రామిక విధానాన్ని ఈ ఏడాది ఫిబ్రవరిలో విడుదల చేసింది. ఆమేరకు భారీ ప్రోత్సాహకాలకు వాగ్దానం, పెట్టుబడులను ఆకర్షించటం, ఉపాధి కల్పన లక్ష్యంగా పెట్టుకుని అమలు చేసింది. పారిశ్రామిక రంగంలో మరిన్ని కొత్త మార్పులకు శ్రీకారం చుట్టిన కేరళ సర్కారు ఆ విధంగానే అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది. భారీ, మధ్య, చిన్న తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఇ), నాన్ ఎంఎస్ఎంఈలకు భారీ ప్రోత్సాహకాలకు హామీనిచ్చేలా ఏర్పాటు చేసుకున్న లక్ష్యాలు ఆచరణలో పెట్టింది. పెట్టుబడులను ఆకర్షించటం, ఉపాధి కల్పనను ప్రోత్సహించటం, వ్యవస్థాపకతను పెంపొందించటం లక్ష్యంగా అనేక ప్రోత్సాహకాలను ఆ విధానంలో పొందుపర్చినవి అమలు చేసింది. పెట్టుబడి రాయితీ, వంద శాతం విద్యుత్, స్టాంప్ డ్యూటీ మినహాయింపులు, ఖర్చుల రీయింబర్స్‌మెంట్ వంటి ప్రధాన ప్రోత్సాహకాలూ ఇందులో చాలా ప్రణాళికా బద్ధంగా ప్రతిపాదించి, ఆచరణలోకి తెచ్చింది. నాలుగేళ్ల తర్వాత వస్తున్న కొత్త విధానం రాష్ట్రంలోని సాంప్రదాయ రంగాలతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, హైటెక్ వ్యవసాయం, విలువ జోడించిన రబ్బరు ఉత్పత్తులు, వైద్య పరికరాలు, బయోటెక్నాలజీ, గ్రాఫేన్, ఎలక్ట్రిక్ వాహనాలు, రోబోటిక్స్ వంటి వాటిపై దృష్టి సారించేలా చేసింది.

**ప్రధాన ప్రోత్సాహకాలు ఇవే..**

ఎంఎస్ఎంఇలకు ఐదేళ్ల పాటు వంద శాతం విద్యుత్ సుంకం మినహాయింపు ఉంటుంది. పారిశ్రామిక పార్కుల్లో తయారీ యూనిట్ల ఏర్పాటుకు స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీల్లో వందశాతం మాఫీ ఉంటుంది. రాష్ట్రంలో ఎక్కడైనా మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ల ఏర్పాటు కోసం మహిళలు, ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు మినహాయింపులు ఉంటాయి. వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభించిన తేదీ నుంచి మూడేళ్ల కాలానికి ప్రభుత్వ ఆర్థిక సంస్థల నుంచి ప్రాధాన్యతా రంగ యూనిట్ల ద్వారా స్థిర మూలధన పెట్టుబడి కోసం తీసుకున్న టర్మ్‌లోన్‌పై ప్రభుత్వం రెండు శాతం వడ్డీ రాయితీని కూడా అందిస్తుంది.



పాలసీ వీరియడ్‌లో ఏడాదికి పదివేల మందికి ప్రత్యక్షంగా, 30 వేల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందని ప్రభుత్వం అంచనా వేసింది.

**ఆంధ్రప్రదేశ్‌లో..**

ఉపాధి కల్పనలో చిన్న, మధ్య తరహా పరిశ్రమ (ఎంఎస్ఎంఇ) లు పోషించే పాత్ర గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. కరోనా కష్టకాలంలో తీవ్రంగా నష్టపోయిన రంగాల్లో ఇవి కూడా ఉన్నాయి. వీటిని ఆదుకోవడానికి ప్రత్యేక ప్యాకేజీలు ఇస్తున్నట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గొప్పగా ప్రకటించాయి. అయితే ఆచరణ అంతంత మాత్రంగానే ఉంది. పైగా సర్కారీ ప్యాకేజీలను అంబానీ, ఆదానీ వంటి బడా కార్పొరేట్లకు అందేలా చేశాయి. దీనితో నామమాత్రపు సాయం కూడా అందకుండా ఎంఎస్ఎంఈలు కునారిల్లుతున్నాయి. వీటిని ఆదుకోవడానికి బదులుగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఆ పరిశ్రమలపై గొడ్డలివేటుగా మారింది. ఉన్న స్థలాల్ని కోల్పోవడంతో పాటు, కొత్తగా ప్రభుత్వం ఇవ్వజూపే చోట కొనుక్కోవాల్సి రావడమే దీనికి కారణం. రాష్ట్రంలో ఇప్పటికే భూముల ధరలు ఆకాశానికి తాకుతున్నాయి. కొత్త స్థలాలకు ప్రభుత్వం ఎంత ధర నిర్ణయిస్తుందో ఎవరికీ తెలియదు. అక్కడ కొనుక్కొని, కొత్తగా యూనిట్లు పెట్టే సామర్థ్యం ఎందరికి ఉంటుంది..? పరిశ్రమకే పెట్టుబడి అవసరం. ఇంకా 30,40 ఏళ్ల నాటి స్థలాలను అప్పజెప్పి, కొత్తవి కొనుగోలు చేయడమంటే అవి వృద్ధి చెందడం మాట ఏమోగానీ, మూతపడటం మాత్రం ఖాయం. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటే ప్రభుత్వ నిర్ణయం ఎంత వినాశకరమైనదో అర్థమవుతుంది. ఇది రాష్ట్రాభివృద్ధిని ప్రశ్నార్థకంగా మార్చడంతో పాటు, ఉపాధి కల్పన లక్ష్యాలను నీరుగారుస్తుంది. అభివృద్ధి పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఈ బలవంతపు ఉత్తర్వులను ప్రభుత్వం రద్దు చేయాలి. చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి ఆచరణాత్మకమైన ప్రణాళికను రూపొందించాలి.

బ్యాంకు రుణాలను చెల్లించలేక ఎన్‌పీఏలుగా మారిపోయిన యూనిట్లను ఆదుకోవడానికి 'వైఎస్సార్ నవోదయం' పథకాన్ని అమల్లోకి తెచ్చారు. లాక్‌డౌన్‌తో కార్యకలాపాలు లేక, ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ రంగాన్ని రక్షించేందుకు తక్షణం రీస్టార్ట్ ప్యాకేజీని ప్రకటించారు. ఈ ప్యాకేజీ కింద గత ప్రభుత్వం బకాయిపడ్డ రాయితీలతో పాటు ఈ ఏడాది ఇవ్వాల్సిన రాయితీలు కలిపి రూ.905 కోట్లు విడుదల చేయడం ద్వారా కొంత ఊరట లభించింది. అయితే మరోవైపు స్థలాలు లేకుండా చేయడం కుడి చేత్తో ఇచ్చి, ఎడమ చేత్తో లాక్కోవడంలా ఉంది. పైపెచ్చు ప్రభుత్వాలు ఇచ్చే ప్యాకేజీలు కార్పొరేట్ సంస్థలు గద్దల్లా తన్నుకుపోతున్నాయి.

**పర్యవేక్షణకు ప్రత్యేక వ్యవస్థ..**

రాష్ట్రంలో ఎంఎస్ఎంఇలను నిరంతరం పర్యవేక్షించే విధంగా ఒక ప్రత్యేక వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేయాలనేది ఆ సంస్థల ప్రతినిధుల డిమాండ్. ఎంఎస్ఎంఇలకు పరిశ్రమ ఆధార్ ఇవ్వడం ద్వారా పూర్తిస్థాయిలో డేటాబేస్‌ను తయారుచేస్తున్నట్టు పరిశ్రమల శాఖ డైరెక్టర్ జె.సుబ్రహ్మణ్యం చెప్తున్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే విధంగా ఏపీఐఐసీ ప్లగ్ అండ్ పే విధానంలో వినియోగించుకునే విధంగా 31 ఎంఎస్ఎంఇ పార్కులను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని ఆయన అంటున్నారు. అయితే వీటితోనే చిన్నపరిశ్రమలు బతికిపోవు. అవి నిత్యం కళకళలాడేలా ఆచరణాత్మక నిర్ణయాలు ఉండాలి. ఆమేరకు అవి వృద్ధి చెంది, రాష్ట్ర ప్రయోజనానికే తోడ్పడతాయి.. అనేకమందికి ఉపాధినీ కల్పిస్తాయి. ఆ వైపుగా ఈ వ్యవస్థ పనిచేయాలి.

**ఎంఎస్ఎంఇలపై కేంద్రం కపట ప్రేమ : సిహెచ్ నర్సింగరావు సిఐటియు రాష్ట్ర ప్రధానకార్యదర్శి**

కేంద్ర ప్రభుత్వం 2021 కోవిడ్ కాలంలో రూ.20 లక్షల కోట్లు ఎంఎస్ఎంఇల అభివృద్ధి కోసం కేటాయిస్తున్నామని ఆర్భాటంగా ప్రచారం చేసింది. టీవిలకే అతుక్కుపోయిన ఆ కాలంలో ప్రజలందరూ బిజెపి ప్రభుత్వం మధ్యతరహా పరిశ్రమలకు గొప్పగా సహాయపడుతున్నట్లు భావించారు. కానీ ఆచరణలో ఇది నాటకమని రుజువైంది. దఫదఫాలుగా రుణాలు ఇస్తున్నట్లు ప్రకటించినా, ఆచరణలో కార్పొరేట్లను ఉద్ధరించడానికే ఈ ప్రకటనలు చేశారని అర్థమైంది.

ఎంఎస్ఎంఇల నిర్వచనంలో రూ. 250 కోట్ల వరకు టర్నోవర్ వున్న కంపెనీలను చేర్చారు. దీనితో పెద్ద కంపెనీలన్నీ ఇందులో దూరిపోయాయి. కార్పొరేట్లదే పైచేయి అయ్యింది. పేరుకే ఎంఎస్ఎంఇలు తప్ప, ఆచరణలో అంతా కార్పొరేట్ల సొంతమైంది. ఎంఎస్ఎంఇలు మూడు నెలలు లోన్‌లు చెల్లింపులో బకాయిలు వుంటే, ప్రభుత్వం వీరిని డిఫాల్టర్ లిస్ట్‌లో పెట్టింది. మూడునెలలు బదులు కనీసం సంవత్సరం లోపు లోన్‌లు చెల్లించే గడువు పెంచాలని.. కేంద్రానికి మొరపెట్టుకున్నా ప్రభుత్వం పెడచెవిని పెట్టింది. ఎంఎస్ఎంఇలు చేసే వర్క్ ఆర్డర్లకు బిల్లు పేమెంట్ కావాలంటే ఆరు నెలలు లోపు ఏ కంపెనీ కూడా చెల్లించడం లేదు. దీంతో వీరికి లోన్ అర్హత లేకుండా పోయింది. స్థోమత కల్గిన కార్పొరేట్లు మాత్రమే లోన్‌లు పొందారు. ఉదా: విశాఖ ఆటోనగర్‌లో రూ. 2.5 కోట్లు టర్నోవర్ కలిగిన ఒకే కంపెనీకి లోన్ అర్హత వచ్చింది. కానీ ఆ యజమాని కొన్న ఒక వ్యాన్ కోసం తీసుకున్న లోన్ రెండు వాయిదాలు చెల్లించలేదని ఆ కంపెనీకి బ్యాంకు అనర్హత ప్రకటించింది. విశాఖలోని ఆటోనగర్‌లోనే ఈ పరిస్థితి తలెత్తితే రాష్ట్రంలో మరే కంపెనీకైనా అర్హత పొందే అవకాశం ఉంటుందా? మన దేశంలో ఎంఎస్ఎంఇలు నిరంతరం పుడుతూ చనిపోతూ వుంటాయి. కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం మనదేశంలో 60,800 ఎంఎస్ఎంఇలు ఉన్నాయి. 2021-22లో 6,222 ఎంఎస్ఎంఇ కంపెనీలు మూతపడ్డాయి. 2022-23లో 10,655 ఎంఎస్ఎంఇలు మూతపడ్డాయని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వ విధానాలు ఎంఎస్ఎంఇలకి అనుకూలంగా ఉంటే ఇంత పెద్దసంఖ్యలో కంపెనీలు ఎందుకు మూతపడ్డాయి? ప్రభుత్వమే దీనికి సమాధానం చెప్పాలి. ఎంఎస్ఎంఇలలో ఉపాధి ఎక్కువ మందికి లభిస్తోందనేది వాస్తవం. కానీ కంపెనీలు తక్కువ కాలంలోనే మూతపడడంతో కార్మికులు కూడా పెద్ద సంఖ్యలో రోడ్డున పడుతున్నదీ అంతే నిజం.

# "ఒకే ఒక్క సంతకం" తో 650 మంది

# బీసీ నాయకులు తలరాత మార్చిన నాయకుడు జగన్



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఆగస్టు 27 (ప్రజా పాలన ప్రతినిధి.): రాజ్యసభ సభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కోస్తా జిల్లా కోఆర్డినేటర్ విజయసాయి రడ్డి పై విమర్శించే నైతిక హక్కు టిడిపి నాయకుడు నల్లపాటి రామచంద్ర ప్రసాద్ కు లేదని నరసరావుపేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు శనివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు నాయకులు మాట్లాడుతూ ఒక నాయకుడ ను విమర్శించే ముంద తమ స్థాయి ఏమిటో తెలుసుకోవాలని అన్నారు. బీసీలపై దౌర్జన్యాలు జరిగిన వాటిని మేము తీవ్రంగా ఖండిస్తామని అన్నారు. ప్రభుత్వం బీసీలకు చెందిన 11 మంది మంత్రులకు మంత్రి పదవి ఇచ్చారని 35 కార్పొరేషన్ ఏర్పాటు చేశారని అన్నారు. ఒకే ఒక సంతకంతో 650 మంది నాయకుల తలరాతన మార్చిన ఘనత వైయస్ జగన్ అని అన్నారు. మేనిఫెస్టోని 99% హామీలు నెరవేర్చిన ఘనత వైయస్ జగన్ కే దక్కుతుందని అన్నారు. అధికారంలో ఉండగా కన్ను మిన్ను కానరాకుండా అన్యాయాలు అక్రమాలు చేయుటం వల్లనే తెలుగుదేశాన్ని ప్రజలు చీకొట్టారని అన్నారు. విజయ్ సాయి రెడ్డి పై స్థాయికి మించి అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమని అన్నారు. ఎదుటివారిని విమర్శించేటప్పుడు మనం ఏమిటో చూసుకోవాలని అన్నారు. నియోజకవర్గంలో తెలుగుదేశానికి సీటే డిక్లేర్ కాలేదు. అయినా ప్రతి ఒక్క వ్యక్తి నేను నాయకుడు అంటూ ప్రజల ముందుకు వచ్చి గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నియోజకవర్గ లో ప్రజల ను ఎన్నో ఇబ్బందులు చేశారని అన్నారు. ఇప్పుడు నరసరావుపేట ఎమ్మెల్యే డా. గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అండదండలతో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులు సంతోషంగా ఉన్నారని అన్నారు. పలనాడు జిల్లాను నరసరావుపేట కేంద్రం గా తీసుకువచ్చిన ఘనత డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జియో ఫైబర్ పనులు గత టిడిపి ప్రభుత్వం నుండే జరుగుతున్నాయని ఆ విషయం నల్లపాటి తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని అన్నారు .మున్సిపల్ ఎన్నికలు జరగకపోవడానికి కారణం తెలుగుదేశం పార్టీ వాళ్ళు కాదా వారు కోర్టుకు పోబట్టే మున్సిపల్ ఎన్నికల వాయిదా పడ్డాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల ఎజ్రా ,,. డైరెక్టర్ స్వామి మాస్టర్ ,రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్ పాలపర్తి వెంకటేశ్వరరావు , నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ఖాదర్ బషా, మాజీ కౌన్సిలర్ మాడిశెట్టి మోహన్ రావు ,33 వ వార్డు నాయకుడు మర్రిపూడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ద అల్లి కాఫీ అండ్ రెస్టారెంట్ ప్రారంభం



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : నగరంలో ఐటిఐ కాలేజీ ఎల్ఐసీ కాలనీ నెల్సన్ మండేలా పార్కు ఎదురుగా వైఎన్నాఆర్ ఛారిటీస్ అధినేత యలమంచిలి జయప్రకాశ్, అరుణ దంపతులు నూతనంగా ఏర్పాటు చేసిన దా అల్లి కాఫీ అండ్ రెస్టారెంట్ ను ఆదివారం ప్రారంభించారు. ఈ రెస్టారెంట్ ను ఆంధ్ర హస్పటల్ ఎండి రమణమూర్తి, తూర్పు నియోజకవర్గ ఇంచార్జి దేవినేని అవినాష్ , డిప్యూటి మేయర్ బెల్లందుర్గ, వైఎస్సాఆర్ సిపి సీనియర్ నాయకులు కడియాల బుచ్చిబాబు, మాజీ డిప్యూటీ మేయర్ అల్లా చెల్లారావు తదితర ప్రముఖులు లాంఛనంగా ప్రారంభించారు. సేవా, రాజకీయా కార్యక్రమాలతో ప్రజల మన్నలు పొందిన యలమంచిలి జయప్రకాశ్ నూతన రెస్టారెంట్ మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు దేవినేని అవినాష్ ఈ సందర్భంగా తెలిపారు. రుచికరమైన కాఫీ, బిర్యానీ , చైనీస్ , తందూరి లాంటి వైరటీ వంటకాలు భుజించి చక్కటి అనుభూతిని పొందేవిధంగా రెస్టారెంట్ వైఎన్నాఆర్ ఛారిటిస్ అధినేత, అల్లి రెస్టారెంట్ యాజమాని యలమంచిలి జయప్రకాశ్ తెలిపారు.

## శ్యామ్ నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు



పుట్టపర్తి జిల్లా, ప్రజాపాలన ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్యామ్ నాయుడు జన్మదిన సందర్భంగా సన్మానించి శు భాకాంక్షలు తెలియజేసిన సామకోటి శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి జిల్లా కేంద్రంలో లిజయప్రకాష్ నాయుడు లి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లిశ్యామ్ నాయుడు జన్మదిన శుభ సందర్భంగా పూలమాల వేసి సన్మానించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఈ మేరకు ఆదివారం నాడు స్థానికంగా మాట్లాడుతూ తనకు ఉన్న అనుబంధాన్ని తెలుగుదేశం పార్టీ ప్రత్యేకంగా గుర్తు చేసుకుంటుందని రాజకీయాల్లో అరుదైన వ్యక్తిగా శ్యామ్ నాయుడు ఎప్పటికీ గుర్తుండిపోతారని అన్నారు. మీరు తెలుగుదేశం పార్టీకి సేవలు అందించడంతో ప్రతి తరానికి స్ఫూర్తిగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి అలాగే రాష్ట్ర అభివృద్ధికి ఆయన ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు ప్రజాప్రతినిధిగా ప్రజలకు నాయకుడిగా పార్టీకి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని మీ కృషి మరువలేనిదని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీలో మీకంటూ ఒక గుర్తింపు ఉందని అలాగే ఒక సభ్యునిగా ప్రజలకు,పార్టీకి విశేష సేవలందిస్తున్నారని కొనియాడారు. అనంతరం వారికి పూలమాలతో సత్కరించి కలియుగ ప్రత్యక్ష దైవం భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి దివ్య ఆశీస్సులు మీపై ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి మీరు మీ జీవిత కాలాంతరంలో మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని సామకోటి ఆదినారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి,కొత్తపల్లి నారాయణస్వామి ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు కొత్తపల్లి జయప్రకాష్,డాక్టర్ రమేష్,నాయకులూ పాపన్న,కృష్ణపురం నాయుడు, తదితరులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధ్యతగా వ్యవహరిద్దాం...

# చంద్రగిరి కోటపై టిడిపి జెండా ఎగరేద్దాం

**యువతకు పులివర్తి వినీల్ పిలుపు**



తిరుపతి జిల్లా, పాకాల మండలం, ఆగస్టు 27 (ప్రజాపాలన న్యూస్): బాధ్యతగా వ్యవహరించి 2024 సార్వత్రిక ఎన్నికల్లో చంద్రగిరి కోటపై తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేద్దామని యువతకు చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ పిలుపునిచ్చారు. ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో భాగంగా ఆదివారం పులివర్తి వినీల్ పాకాల మండలం, పుదిపుట్ల బైలు, పేరసానిపల్లె పంచాయతీల లో యువతతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు.అంతకుముందు పాకాల మండలానికి చేరుకున్న పులివర్తి వినీల్ కి, స్థానిక టిడిపి నాయకులు, గ్రామ ప్రజలు ఘనస్వాగతం పలికారు. బైక్ ర్యాలీ అనంతరం ఆయన యువతతో సమావేశమయ్యారు. ప్రస్తుతం చంద్రగిరి నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామలపై చర్చించిన వినీల్..,టిడిపి నాయకులు, కార్యకర్తలు అంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరి ముఖ్యంగా దొంగఓట్లు నమోదుకు సంబంధించి, ఎప్పటికప్పుడు తమ ఓట్లను పరిశీలించుకోవడంతో పాటు నియోజకవర్గంలో నమోదవుతున్న దొంగఓట్ల పై కూడా నిఘా పెట్టి, ఓటరు పరిశీలనలో అవకతవకలు జరిగినట్లయితే వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. అలాగే తమ దృష్టికి కూడా తీసుకురావాలని ఆయన సూచించారు. చేయని తప్పు కూడా అధికార పార్టీ నేతలు టిడిపి శ్రేణులపై అక్రమ కేసులు బనాయిస్తున్న నేపథ్యంలో ముఖ్యంగా యువత జాగ్రత్తతో మెలగాలని తెలిపారు. అదే సమయంలో పార్టీ కార్యకలాపాలలో చురుగ్గా పాల్గొని, పార్టీ పెద్దలు నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని చెప్పారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయం దగ్గర పడుతోందని, యువత టిడిపి గెలుపు కోసం చిత్తశుద్ధితో పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ పులివర్తి నాని కుటుంబం ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన పార్టీ కార్యకర్తలకు భరోసానిచ్చారు. ఇకపోతే టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో పొందుపరిచిన ఎన్నికల మినీ మేనిఫెస్టోను ప్రజలకు చేరువ చేయాలని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, ప్రజాసంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని టిడిపి ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టో పై నియోజకవర్గంలోని ప్రజలందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ గెలుపుతోనే రాష్ట్ర భవిష్యత్తు అన్న విషయాన్ని నియోజకవర్గ ప్రజలందరికీ తెలియపరచాలన్నారు. అదే సమయంలో ప్రజల భవిష్యత్తు కూడా టిడిపి గ్యారంటీ అని ప్రజలకు తెలియజేసే విధంగా యువత తమ కార్యాచరణ రూపొందించుకుని, తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం తామంతా అహర్నిశలు శ్రమిద్దామని వినీల్ పిలుపునిచ్చారు.



## నిరాశ్రయునికి గృహం నిర్మించిన కొవ్వలి ఫౌండేషన్



నరసాపురం, ఆగస్టు 27 (ప్రజాపాలన ప్రతినిధి) : నిరుపేదలకు, అభాగ్యులకు చేతనైన సహాయం అందించడమే కొవ్వలి ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశ్యమని కొవ్వలి ఫౌండేషన్ నిర్వాహకులు నిమ్మకాయల నీలిమ గోపాలరావు, జయలక్ష్మి శ్రీధర్ లు అన్నారు. మొగల్తూరు మండలం పేరుపాలెం గ్రామంలో నిరాశ్రయుడైన మంగి రవి కుటుంబానికి కొవ్వలి ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో నిర్మించిన గృహాన్ని శనివారం కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి రామ్మోహన్ నాయుడు జన్మదినం సందర్భంగా అందజేశారు. ఈ సందర్భంగా గోపాలరావు, శ్రీధర్ లు మాట్లాడుతూ కొవ్వలి రామ్మోహన్ నాయుడు సమాజానికి తనవంతు సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో కొవ్వలి ఫౌండేషన్ ఏర్పాటుచేసి సమాజానికి సేవలందిస్తున్నారని అన్నారు. నరసాపురం నియోజకవర్గంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కొంతమందికి ప్రతి నెలా నిత్యావసరాలు, మందులను తమ వాలంటీర్ల ద్వారా అందిస్తున్నారని తెలిపారు. వర్షపు నీటిలో జీవనం సాగిస్తున్న మంగి రవి కుటుంబ పరిస్థితులను కొవ్వలి రామ్మోహన్ నాయుడు తెలుసుకుని వారికి తన పుట్టినరోజు బహుమతిగా గృహాన్ని నిర్మించి ఇవ్వడం జరిగిందని అన్నారు. కొవ్వలి ఫౌండేషన్ మొదటి వార్షికోత్సవ వేడుకలలో భాగంగా వేములదీవి గ్రామంలో ఒక వృద్ధురాలికి కూడా ఇల్లు నిర్మించి ఇచ్చామని అన్నారు. విద్యా, వైద్య, ఆధ్యాత్మిక, ఉద్యోగ, సామాజికంగా కొవ్వలి ఫౌండేషన్ అందిస్తున్న సేవలను వారు వివరించారు. గ్రామ సర్పంచ్ వెంకన్న మాట్లాడుతూ సమాజానికి కొవ్వలి ఫౌండేషన్ సంస్థ చేస్తున్న సేవలను కొనియాడారు. కొవ్వలి రామ్మోహన్ నాయుడు పుట్టినరోజు సందర్భంగా వేములదీవి గ్రామంలో వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద హనుమంతు, కొత్తోట గ్రామంలోని వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద రేవు పద్మారావులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వద్దే సూర్యకృష్ణ, చల్లా పరిమికృష్ణ, కవురు ముత్యాలరావు, వైదాని సత్యనారాయణ, బాలు, బొల్లం ఏసు, చల్లా సుబ్రహ్మణ్యం, సత్తినేని త్రిమూర్తులు, బాబ్జీ, శ్రీను, సంకు భాస్కరనాయుడు, చెక్కల సత్యదేవ్, భోగిరెడ్డి ముత్యం, రేవు పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృత భాష మన వారసత్వ సంపద

**రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు**



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : సంస్కృత భాష మన దేశ సంస్కృతిలో భాగమని భారతదేశ ఆత్మను అధ్యయనం చేసే విషయంలో సంస్కృత భాషను నేర్చుకోవడం అత్యంత ఆవశ్యకమని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. సత్యనారాయణపురంలో సంస్కృత భారతీ – ఆంధ్రప్రదేశ్ ప్రాంత కార్యాలయ భవన ప్రారంభోత్సవం ఆదివారం ఎమ్మెల్యే చేతులమీదుగా జరిగింది. ఆచార్య దోర్బల ప్రభాకర శర్మ సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంస్కృత భారతీ అఖిలభారత కార్యదర్శి సత్యనారాయణ భట్, రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ ప్రాంత అధ్యక్షులు హరికుమార్, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లాది విష్ణు మాట్లాడుతూ అన్ని శాస్త్రాలకూ మూలం సంస్కృతంలోనే ఉ ందన్నారు. సైన్స్, మాథ్స్, ఫిలాసఫీ వీటన్నిటి మూలాలు సంస్కృత భాషలో ఉన్నాయని ఉద్బోధించారు. కనుక ప్రతి విద్యార్థి భారతీయ విజ్ఞాన సంపదను వెలికితీసి ముందుకు తీసుకెళ్లేందుకు సంస్కృతాన్ని తప్పనిసరిగా నేర్చుకోవాలని సూచించారు. ఈ భాషను సరళతరం చేసి వాడుకలోకి తీసుకొచ్చేందుకు గత నాలుగు దశాబ్దాలుగా సంస్కృత భారతి ఉద్యమ కార్యాచరణతో పని చేస్తోందని ప్రశంసించారు. సంస్కృత భాష ఒక విజ్ఞాన ఖని అని అనేక వైజ్ఞానిక విషయాలు ఈ భాషలో దాగి ఉన్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. ఏదో ఒక రోజు సంస్కృతం ప్రపంచ భాషగా మారే అవకాశం ఉందని, అందులో సంస్కృత భారతి కీలక పాత్ర పోషిస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. సంస్కృత భాషను కాపాడేందుకు కృషి చేస్తున్నవారికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి డా.ఉపద్రష్ట వేంకటరమణమూర్తి, ప్రాంత అధ్యక్షులు జన్నాభట్ల కుమార చంద్రశేఖర్, స్థానిక కార్పొరేటర్ శర్వాణి మూర్తి, తదితరులు పాల్గొన్నారు.


## ప్రజల్లో చైతన్యం తేవడమే లక్ష్యం



**బీసీవై పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మచ్చ కోటేశ్వర యాదవ్**

విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : వైసిపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను భారత చైతన్య యువజన పార్టీ సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలియపరిచేలా చేసి వారిలో చైతన్యం తీసుకురావడమే తమ లక్ష్యమని బి సి వై పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మచ్చ కోటేశ్వరరావు యాదవ్ తెలిపారు. ఆదివారం గాంధీనగర్ లోని హెూటల్ ఐలాపురంలో భారత చైతన్య యువజన పార్టీ సోషల్ మీడియా విభాగం సమావేశం జరిగింది. సమావేశంలో రాష్ట్రానికి చెందిన వారి జిల్లాల నుంచి సోషల్ మీడియా విభాగం ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సమావేశం ఉద్దేశించి సోషల్ మీడియా విభాగం కోఆర్డినేటర్ మచ్చ కోటేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ తమ పార్టీ జాతీయ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో సోషల్ మీడియా విభాగం కమిటీలను నియమించనున్నట్లు తెలిపారు. ఈ కమిటీ తమ పార్టీ విధివిధానాలను సిద్ధాంతాలను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు మరింత చేరువ చేయనున్నట్లు పేర్కొన్నారు. తదనంతరం సోషల్ మీడియా విభాగం ప్రతినిధి శ్రీనివాస యాదవ్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పాలన నచ్చక చాలామంది ఆ పార్టీని వెళుతున్నారని, ఇందులో భాగంగా తాను కూడా వైసిపి పార్టీ నుంచి బయటికి వచ్చి రామచంద్ర పెట్టిన భారత చైతన్య యువజన పార్టీలో చేరినట్లు తెలిపారు. బిసివై పార్టీ సిద్ధాంతాలకు లోబడి పని చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో సోషల్ మీడియా విభాగం ప్రతినిధులు మద్దెల ఏడుకొండలు రెడ్డి, అయ్యన్న,గుమ్మా రాజు, పసుపులేటి లలిత, మల్లికార్జున, వెంకటరమణ, శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ కౌసల్ యోజన పథకం ఏర్పాటు కుల,చేతి వృత్తులకు పూర్తి ప్రయోజనం: బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి అంగడాల



గుడివాడ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ కౌసల్ యోజన్ పథకంతో ప్రతి కులవృత్తులు చేసుకునే వారికి జీవనప్రమాణలు మేరగు పరిచేందుకు ప్రధాని మోడికి ప్రతి ఒక్కరు ధాన్యవాదాలు తెలపాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంగడాల సతీష్ అన్నారు. ఆదివారం స్థానిక బిజెపి కార్యాలయంలో రూరల్ మండల అధ్యక్షుడు శీలం శంకరావు అధ్వర్యంలో కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి సీనియర్ నాయకలు సూరే గాంధీ, జిల్లా ప్రధాన కార్యదర్శి అంగడాల సతీష్లు పాల్గొని మాట్లాడతూ ప్రధాని మోడీ ఈ నెల 15న విశ్వకర్మ కౌసల్ పథకం ద్వారా 13వేల కోట్ల రూపాయలు కేటాయించారు. 18 రకాల చేతివృత్తులు చేసకునే వారు రూ.లక్ష రూపాయుల నుండి రూ.5లక్షల వరకు సబ్సీడీ రుణలు ఇవ్వడం జరిగుతుందన్నారు. చేతివృత్తులు చేసుకునే బిసి,ఎస్సీ,ఎస్టీ బడుగు బలహీన వర్గాల వారందరి భారత ప్రధాన నరేంద్రమోదీకి ప్రతేక ధన్యవాదాలు తెలపాలన్నారుపారు. కార్యక్రమంలో అంజనేయులు, అప్పులచారి, తదితరులు పాల్గొన్నారు.

## ద్రౌపతి దేవి అగ్నిగుండం మహోత్సవం కార్యక్రమానికి హాజరైన సిపాయి సుబ్రమణ్యం



పాపానాయుడుపేటల గ్రామంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ ద్రౌపది దేవి సమేత ధర్మరాజు స్వామి దేవస్థానము 153వ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈరోజు అగ్నికొండ మహోత్సవము సందర్భంగా గ్రామమునకు విచ్చేసిన శ్రీ సిపాయి సుబ్రమణ్యం ఎమ్మెల్సీ గారు పాల్గొన్నారు పాపానాయుడుపేట గ్రామ సర్పంచ్ లలితా కరుణాకర్ గారు మాజీ సర్పంచ్ శ్రీ తంబ సుబ్రమణ్యం గారు మాజీ ఆప్షన్ మేంబర్ శ్రీ ఎస్ ఎస్ చంద్ర గారు శ్రీ ధర్మరాజు స్వామి గుడి పెద్దలు ఎం అన్నామలై మొదలు గారు మరియు ఎం బాబు గారు ఏం అర్జున్ బాబు ఏం దొర కృష్ణ తంబ సుబ్రమణ్యం జ్యోతి జ్యువెలర్స్ మాజీ సర్పంచ్ గోవింద్ స్వామి ఎమ్మెస్ ప్రకాష్ ఎన్ చంద్ర దండ రాజా విష్ణు అగర్వాల్ సురకాని జగదీష్ నాటం భాస్కర్ ఢిల్లీ మనీ అయ్యప్ప పాల్గొన్నారు.

## జనసేన యువత సేవలు అభినందనీయం



నరసాపురం, ఆగస్టు 27 (ప్రజాపాలన ప్రతినిధి) : జనసేనపార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో మేము సైతం జనసేన వ్యవస్థాపకుడు, జనసేన పార్టీ నరసాపురం మండల యువత అధ్యక్షుడు పసుపులేటి అభి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు 100 వారాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం పట్టణంలోని బస్టాండ్ సెంటర్ వద్ద పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యుడు, నరసాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ బొమ్మిడి నాయకర్, నియోజవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకుడు చాగంటి మురళీకృష్ణ (చిన్న) ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ఆయన అభిమానులు, జనసేన పార్టీ నాయకులు సమాజానికి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. జనసేన పార్టీ యువత భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుడు రామలింగేశ్వరరావు కు డాక్టరేట్



గోకవరం ఆగస్ట 27 ప్రజాపాలన: మండలం పెంటపల్లి గ్రామమునకు చెందిన కె. రామలింగేశ్వర రావు కు ప్రభుత్వ పాలనా శాస్త్రం నందు "గవర్నన్స్ ఆఫ్ నేషనల్ రూరల్ హెల్త్ మిషన్: ఎ స్టడీ ఆన్ ది రోల్ ఆఫ్ ఆశ ఇన్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ రూరల్ హెల్త్ మిషన్ ఇన్ తూర్పు గోదావరి డిస్ట్రిక్ట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్" అనే పరిశోధనా అంశమునకు డా. బి. ఆర్. అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం. డాక్టరేట్(పి. హెచ్ డి.) ప్రధానం చేసియున్నారు. రాజమహేంద్రవరం లోని ఇన్నీస్ పేట లో గల వీరేశలింగం ఆస్తికోన్నత ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేయుచున్నారు. మండల రంప యర్రం పాలెం పంచాయితీ పెంటపల్లి గ్రామం నుంచి (పి,హెచ్. డి) తీసుకున్న రామలింగేశ్వరావు ను గ్రామ పెద్దలు. స్నేహితులు. జిల్లా విద్యాశాఖ అధికారి అబ్రహం అభినందించారు.



## పెనుమోతు వంశీ అధ్వర్యంలో నిరాశ్రాయులకు ఉచితంగా మందులు పంపిణి



గుడివాడ : ఆదివారం స్థానిక మందపాడు లోని నిరాశ్రాయుల కేంద్రంలో పెనుమోతు వంశీ అధ్వర్యంలో వృద్దులకు ఉచితంగా బిపి, షుగర్, రక్త పరీక్షలు చేసి మందులు పంపిణి చేశారు. పెనుమోతు శ్రీనివాసరావు వర్ధంతిని పురష్కరించుకుని వృద్దులకు ఉచితంగా రక్త పరీక్షలను డా.జాగేశ్వరరావు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఎన్టిఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ సభ్యులు లోయ ఈశ్వరవెంకటేశ్వరరావు, అర్జా ప్రసాద్, పొన్నూరు సత్యనారాయణ, లింగం చిట్టిబాబు, బొప్పన కుటుంబరావు, చింతా రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో దేదీప్యమానంగా దేవరంపాడు ఆలయం



రాజుపాలెం ప్రజాపాలన ప్రతినిధి: పల్నాడు ప్రాంతంలో చిన్న తిరుమల గా భాసిల్లుతున్న దేవరంపాడు వెంకన్న స్వామి ఆలయాన్ని లిపల్నాడు జిల్లాకే తలమానికంగా అభివృద్ధి చేస్తున్నారు.. రాష్ట్ర జల వనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు.లి గత పాలకులు దృష్టి సారించని ఆలయంపై అంబటి ప్రత్యేక చొరవ తీసుకొని భక్తులకు అవసరమైన వనరులు, వసతులు సమకూర్చుతున్నారు. తిరుణాళ్లలో మాత్రమే భక్తులు సందర్శించే పరిస్థితి నుంచి ప్రతిరోజు భక్తులు స్వామి వారిని సందర్శించి ఆయన ఆశీస్సులు పొందేలా ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నారు. లిఆదివారం ఆలయ ప్రాంగణంలోరూ 2. 75 కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు.లి దేవాదాయ ధర్మాదాయ శాఖ నుంచి రూ.1 కోటి నిధులతో నిర్మాణమవుతున్న ముఖ మండపాన్ని, రూ. 25 లక్షలతో జరుగుతున్న మెట్ల మార్గాన్ని, జలవనరుల శాఖ నిధులతో ఎన్ఎస్పి కాల్వ రక్షణ గోడల (రిటైనింగ్ వాల్) నిర్మాణం పనులను ఆయన పరిశీలించారు. ఈ పనులు మందకొడిగా సాగడంతో వేగంగా పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఆయనతోపాటు మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, నియోజవర్గ నాయకుల పక్కాలా సూరిబాబు, తోట లక్ష్మీనారాయణ, యానాదియ్య తదితరులు ఉన్నారు

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా




పల్నాడు జిల్లా . మాచర్ల. ఆగస్టు 27 (ప్రజా పాలన ప్రతినిధి.): స్థానిక శాసనసభ్యులు, గవర్నమెంట్ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మాచర్ల స్థానిక చక్రధర్ డిగ్రీ కాలేజీ లో శనివారం స్కిల్ డెవలప్మెంట్ వారి మెగా జాబ్ మేళ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అటవీ శాఖ అధికారి రామచంద్ర రావు మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వారు ఎంచుకున్న లక్ష్యాన్ని చేరేందుకు ఇది చక్కగా దోహద పడుతుందని తెలియజేశారు. యువత సరియైన లక్ష్యాన్ని ఎంచుకొని దానికోసం ప్రయత్నిస్తే విజయం లభిస్తుందని సూచించారు. కళ్ళం శ్రీకాంత్ రెడ్డి %×జాూా% సాధించిన చక్రధర్ డిగ్రీ కాలేజ్ పూర్వ విద్యార్థి మాట్లాడుతూ యువత సరైన మార్గాన్ని ఎంచుకొని దానికోసం ఒక క్రమ పద్ధతిలో ప్రయత్నిస్తే విజయం నిర్ణయిస్తుందని తను సాధించిన విజయం గురించి యువతతో పంచుకున్నారు. కార్యక్రమం గురించి జిల్లా నైపుణ అభివృద్ధి అధికారి కే సంజీవరావు మాట్లాడుతూ జాబ్ మేళాకు 15 కంపెనీలు 680 ఉద్యోగ అవకాశాలతో జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 393 మంది నిరుద్యోగులు పాల్గొనగా 156 మందికి ఉద్యోగ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సాయి మాలకొండ రెడ్డి , డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి బాలునాయక్ , జిల్లా సమైక అధ్యక్షులు అనుష , జిల్లా పరిశ్రమల అధికారి పి.వెంకటేశ్వరావు , గురజాల డివిజన్ అధికారి డి గబ్బర్ నాయక్ , మున్సిపల్ కమిషనర్ వి రమణ బాబు , ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ పద్మ , మాచర్ల ఎంపీడీవో సత్యనారాయణ ,దుర్గి ఎంపీడీవో సంతావాణి , స్కిల్ డెవలప్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 1నుంచి 45 రోజులు పాటు జరిగే "బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ"



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఆగస్టు 27 (ప్రజా పాలన ప్రతినిధి.): నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్, యూనిట్ ఇన్చార్జిలతో, సమావేశమైన నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబుగారు ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ సెప్టెంబర్ 1 నుంచి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన "బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమనీ" విజయవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలియజేశారు, బాదుడే బాదుడు, ఇదేం ఖర్మ, మహా శక్తి, కార్యక్రమాలను పూర్తిగా విజయవంతం చేశాం అలాగే బాబు షూరిటి భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో భాగంగా మన నాయకులు, కార్యకర్తలు ప్రతి వ్యక్తి మనసులోకి వెళ్లేలా పనిచేయాలి. తెలుగుదేశం పార్టీ అనుకుంటే సాధ్యం కానిది లేదు. 42 ఏళ్లుగా మనల్ని నడిపించి, గెలిపిస్తున్న గొప్ప నాయకులు కార్యకర్త లు మనకు ఉన్నారు.కార్యకర్తలు, నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నా. రాష్ట్రం కోసం..ప్రజలకోసం మనం ఎంతో చేయాలి. ఇప్పటికే మీరు ఎన్నో కష్టాలు పడ్డారు. కార్యకర్తల కుటుంబాల్ని కాపాడుకుంటా అలాగే ఈ వైసిపి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని కూడా ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని స్పష్టం చేశారు, ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గ పరిశీలకులు మన్నవ మోహన్ కృష్ణ గారు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య , పులిమి రామిరెడ్డి , నరసరావుపేట పార్లమెంట్ జనరల్ సెక్రెటరీ కొట్టా కిరణ్ , పట్టణ అధ్యక్షులు కడియాల రమేష్ , మండల అధ్యక్షులు విశ్వేశ్వరరావు , మరియు క్లస్టర్ ఇన్చార్జులు, యూనిట్ ఇన్చార్జులు పాల్గొన్నారు.



## ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు గారిని కలసిన ఎస్టీయూ సభ్యులు



గుంటూరు జిల్లా. ఆగస్టు 27 (ప్రజా పాలన ప్రతినిధి.) నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ని పల్నాడు జిల్లా ఎస్టీయూ(స్టేట్ టీచర్స్ యూనియన్ సభ్యులు) గుంటూరులో మర్యాదపూర్వకంగా కలిసారు. ఆదివారం ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు కార్యాలయంలో కలిశారు. యూనియన్ ఆధ్వర్యంలో పిడుగురాళ్లలో నిర్మించిన యూనియన్ బిల్డింగ్ ప్రారంభోత్సవం సెప్టెంబర్ 24న జరగనుంది. ఈ కార్యక్రమానికి ఎంపీని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీతో సభ్యులు భేటీ అయ్యారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలపై, పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ఎస్టీయూ అధ్యక్షులు పెదబాబు, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమ కోసమే ప్రకృతి వ్యవసాయ విధానం!



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఆగస్టు 27 (ప్రజా పాలన ప్రతినిధి.): రైతు సాధికారిక సంస్థ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ విధానాలు పాటిస్తూ రైతులకు ఖర్చులు తగ్గించుకొని అధిక దిగుబడులు మరియు ఆరోగ్యకరమైన ఉత్పత్తులు అందించేందుకు ప్రకృతి వ్యవసాయమే శరణ్యమని దిమాటిక్ లీడర్ చక్రవర్తి అన్నారు. స్థానిక పల్నాడు జిల్లాలోని ఇండో జర్మన్ గ్లోబల్ అకాడమీ ఫర్ అగ్రికల్చర్ రీసెర్చ్ అండ్ లెర్నింగ్ భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న నాలుగు రోజుల రైతు శాస్త్రవేత్తల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మూడో రోజు రైతుల సంక్షోభాల గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా పలనాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే అమల కుమారి మాట్లాడుతూ వ్యవసాయ భూములను నాశనం చేసే మితిమీరిన రసాయనాలను వాడరాదని రసాయనాల వలన ప్రకృతి నాశనం చేస్తుందని, అదేవిధంగా రైతుల జీవితం మరో జీవనోపాధిగా సాధారణంగా ప్రజల ఆరోగ్యం పరిస్థితి విషమొలమవుతుందని ఆమె తెలిపారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో జనాభా పెరుగుదల వలన ప్రతి కుటుంబానికి భూమి విస్తీర్ణం తగ్గిందని సన్నగా రైతులకు ఒక హెక్టార్ కంటే తక్కువగా ఉందని అదేవిధంగా కౌలు పొలం తీసుకున్న రైతులుకి భూమి యజమానులు అధికారిక లీజు ఒప్పందాలు లేకపోవడం వలన పెట్టుబడి సాగు కొరకు రుణాలు లేకపోవడం వలన ఎక్కువ వడ్డీలు తెచ్చుకొని వ్యవసాయం చేస్తున్నారని, ఈ సమయంలో రైతులందరూ వారికున్న భూముల్లో ఎటువంటి రసానాలు వాడకుండా ప్రకృతి వ్యవసాయ విధానంలో పంటలను పండించడంతో ఖర్చులు తగ్గి అధిక దిగుబడులు పొందే విధంగా రైతులను మార్చే విధంగా కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్క రైతు శాస్త్రవేత్తకు ఉందని ఆమె తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో టిపిపిలు, డిపిపిలు, మెంటర్స్, రైతు శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

## దేవస్థానము ఆర్చీల వద్ద రాజకీయ ప్లెక్సీలు మరియు బ్యానర్లు తొలగించండి



ప్రజపాలన న్యూస్ శ్రీకాళహస్తి :ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి దేవస్థానం అభివృద్ధి లో భాగంగా భక్తులను ఆకర్షించే విధంగా శ్రీకాళహస్తి పట్టణం ప్రముఖ కూడళ్ళు అనగా %ూ్యా% సీడ్స్ సర్కిల్, పొన్నాలమ్మగుడి సర్కిల్, కుమార స్వామి తిప్ప, ఉరందూరు రోడ్డు, నంది సర్కిల్ నందలి దేవస్థానము వారిచే ఆర్చీలను నిర్మించిడం జరిగినది . సదరు ఆర్చీల ముందు రాజకీయ ప్లెక్సీలు మరియు బ్యానర్లు ఏర్పాటుచేయడం వలన సదరు ఆర్చీల యొక్క శోభ పోవుచున్నది. అదేవిధంగా సదరు రాజకీయ ప్లెక్సీలు మరియు బ్యానర్లు ఏర్పాటుచేయడం వలన భక్తుల మనోభావములు దెబ్బతినే విధముగా ఉన్నవి. కావున శ్రీకాళహస్తి పట్టణము లో ఉన్న అన్నీ రాజకీయ పార్టీలకు తెలియజేయునది ఏమనగ భక్తుల మనోభావములు మరియు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవాలయం యొక్క విశిష్టతను దృష్టి పెట్టుకొని శ్రీకాళహస్తి పట్టణం ప్రముఖ కూడళ్ళు అనగా %ూ్యా% సీడ్స్ సర్కిల్, పొన్నాలమ్మగుడి సర్కిల్, కుమార స్వామి తిప్ప, ఉరందూరు రోడ్డు, నంది సర్కిల్ నందలి ఆర్చీల ముందు వివిధ రాజకీయ పార్టీల ప్లెక్సిలు మరియు బ్యానర్లను ఏర్పాటుచేసియున్న వాటిని వెంటనే మీ ద్వారా ఒక వారము లోపల తొలగించి దేవస్థానమునకు సహకరించవలసినదిగా విజ్ఞప్తి చేయుచున్నాము. అట్లు లేని యెడల దేవస్థానము సిబ్బంది ద్వారా సదరు రాజకీయ పార్టీల ప్లెక్సిలు మరియు బ్యానర్లు తొలగించబడునని తెలిజేయడమైనది.

## ఘనంగా జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం



చిత్తూరు జిల్లా, గంగాధర నెల్లూరు నియోజకవర్గం, కార్వేటినగరం (ప్రజా పాలన) ఆగస్టు 27 కార్వేటి నగరం మండలం లో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ సందర్భంగా డాక్టర్ పొన్న యుగంధర్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాల జనసేన పార్టీ నాయకుడు పసుపులేటి హరి ప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభించారు అనంతరం సమావేశానికి చేరుకున్నారు. వైసిపి దౌర్జన్యం తో మా కుటుంబం బలి అయ్యానంటున్న మోహనవల్లిలి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో జన్మభూమి కమిటీ సభ్యురాలుగా ఉన్నందుకే వైసీపీ నాయకులు నానా ఇబ్బందులకు గురిచేసిన తెదేపా నాయకులు ఆదుకోకపోవడంతో వైసిపి దాడిలో బిడ్డను కోల్పోయానని మా కుటుంబ సభ్యులపై వైసిపి తప్పుడు కేసులు మాపై బనాయించారని తెలిపారు మేమున్నామంటూ జనసేన ఆదరించిందని అందుకే జనసేన పార్టీ లో చేరుతున్నట్లు తెలిపారు. అనంతరం నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ డాక్టర్ పొన్న యుగంధర్ మరియు జిల్లా నాయకులు పసుపులేటి హరిప్రసాద్ ప్రసంగించారు ప్రసంగించారు ఈ కార్యక్రమంలో నాయకులు, నియోజకవర్గంలోని ఆరు మండలాలను నాయకులు, కార్యకర్తలు,వీర మహిళలు పాల్గొన్నారు.




# "ఓజి" షూట్ పై లేటెస్ట్ బజ్.!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా యంగ్ హీరోయిన్ ప్రియాంక మోహన్ హీరోయిన్ గా దర్శకుడు సుజీత్ తెరకెక్కిస్తున్న భారీ చిత్రం "ఓజి" కోసం అందరికీ తెలిసిందే. మరి ఈ చిత్రం ఇప్పటికే చాలా మేర షూటింగ్ కంప్లీట్ కాగా ఇక నెక్స్ట్ మరో షెడ్యూల్ కోసం మేకర్స్ ఇప్పుడు విదేశాల్లో ఉన్నారు. మరి ఈ షూట్ పై ఇప్పుడు ఇంట్రెస్టింగ్ బజ్ వినిపిస్తుంది. ఈ సెప్టెంబర్ లో పవన్ మొదట ఉస్తాద్ భగత్ సింగ్ ని ఒక వారం పాటు షూట్ చేయనున్న సంగతి అందరికీ తెలిసిందే. మరి ఈ వారం షూట్ తర్వాత మిగతా నెల అంతా కూడా ఓజి కోసం పవన్ కేటాయించినట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. దీనితో ఈ సెప్టెంబర్ లోనే ఓజి కూడా మొదలు కానుంది. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నాడు అలాగే డివివి ఎంటర్టైన్మెంట్స్ వారు భారీ బడ్జెట్ తో ఈ సినిమాని నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.

## 'అఖండ - 2' మూవీ పై బోయపాటి శ్రీను క్లారిటీ



నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా మాస్ యాక్షన్ సినిమాల దర్శకుడు బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన భారీ మాస్ యాక్షన్ కం ఎమోషనల్ మూవీ అఖండ. నటసింహం బాలకృష్ణ రెండు పాత్రల్లో కనిపించిన ఈ మూవీలో ప్రగ్య జైస్వాల్ హీరోయిన్ గా నటించగా మిరియాల రవీందర్ రెడ్డి నిర్మించారు. ఇక రెండేళ్ల క్రితం రిలీజ్ అయిన అఖండ ఎంత గొప్ప అఖండ విజయం అందుకుందో మనకు అందరికీ తెలిసిందే. ఇక మ్యాటర్ లోకి వెళితే, ప్రస్తుతం యువ నటుడు రామ్ పోతినేని తో బోయపాటి శ్రీను తీస్తున్న పాన్ ఇండియన్ మూవీ స్కంద. నేడు జరిగిన ఈ మూవీ యొక్క ప్రీ రిలీజ్ థండర్ ఈవెంట్ కి బాలకృష్ణ చీఫ్ గెస్ట్ గా విచ్చేసారు. అందులో భాగంగా దర్శకుడు బోయపాటి శ్రీను మాట్లాడుతూ, దీని అనంతరం బాలకృష్ణ గారితో అఖండ 2 మూవీ ఉంటుందని, ప్రస్తుతం దానికి సంబంధించి ప్లానింగ్స్ జరుగుతున్నాయని, త్వరలోనే అన్ని వివరాలు వెల్లడి అవుతాయని అన్నారు. దానితో అఖండ 2 మూవీ త్వరలో పక్కాగా రానుందని క్లారిటీ వచ్చేసింది. మరి ఈ క్రేజీ కాంబో మూవీ ఎప్పుడు ప్రారంభం అవుతుందో చూడాలి.

# తమ్ముడికి లేడీ గెటప్ వేసి చెల్లిలా ఫీలైన అనుపమ!



మాలీవుడ్ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ ఆరంభంలో తడబడినా అటుపై తప్పిదాల్ని కవర్ చేసుకుని కెరీర్ ని జెట్ స్పీడ్ తో పరుగులు పెట్టిస్తోన్న సంగతి తెలిసిందే. గతేడాది నుంచి అమ్మడి వేగంగా మామూ లుగా లేదు. రౌడీ బోయ్స్ విజయంతో అనుపమ రూట్ పూర్తిగా మార్చేసింది. అప్పటి నుంచి సక్సెస్ పాయింట్ ని పట్టుకుని కెరీర్ ని బిల్డ్ చేసుకుంటుంది. కార్తికేయ-2 తో పాన్ ఇండియాలో సక్సెస్ అందుకుంది. బటర్ ఫ్లై లాంటి లేడీ ఓరియేంటెడ్ సినిమా కూడా చేసింది. ప్రస్తుతం అమ్మడి చేతిలో మూడు..నాలుగు సినిమాలున్నాయి. ఇలా ఇంత బిజీ అవ్వడం వెనుక కారణం అమ్మడు తనలో రొమాంటిక్ యాంగిల్ ని తట్టిలేపడమే. ఆరంభంలో ముద్దు అంటే చేదుగా భావించిన సొసగరి అటుపై పెదవి ముద్దులతో సంచలనమే అయింది. ఇంటిమేట్ సన్నివేశాలకు సైతం అనుపమ సై అంటుందని నిరూపించింది. దీంతో అమ్మడి ఫేట్ మారిపోయింది. కెరీర్ పరంగా ఇంకొన్నాళ్ల పాటు ఎలాంటి ఢోకాలేదు. తాజాగా ఈ బ్యూటీ తన తమ్ముడి గురించి ఇంట్రెస్టింగ్ విషయాలు రివీల్ చేసింది. అక్షయ్ అనే ఓ తమ్ముడు ఉన్నాడు. కొత్త విషయాలు నేర్పించడంతో పాటు.. వాటిని నాతోనూ పంచుకుంటాడు. ఏ విషయంలోనూ పొగడడు. కానీ విమర్శించడంలో ముందుంటాడు. అక్షయ్ విమర్శన వల్ల చాలా వరకూ నేను మారాను. ఇద్దరి వయసు తేడా రెండేళ్లే. దీంతో వాడిని పెట్ లా ఫీలవుతుంటా. రకరకాల గెటప్స్ వేసి ఫోటోషూట్లు చేస్తుంటా. నేను అడిగిందల్లా చేసే అక్షయ్ కి అమ్మాయిగా గెటప్ వేసి చెల్లిగానూ మార్చుకుంటాను. ఆరకంగా చెల్లి లేని లోటును తీర్చుకుంటా. నేను ఏం చేసినా వాడు ఫీలవ్వడు. అక్క కోసం ఆ మాత్రం చేస్తానులే అంటాడు- అని అంది. ప్రస్తుతం అనుపమ తెలుగులో టిల్లు స్క్వేర్ లో నటిస్తోంది. కొన్ని కొత్త ప్రాజెక్ట్ లకు సంబంధించి చర్చలు జరుగుతున్నాయి. అలాగే తమిళ్.. మలయాళంలోనూ సినిమాలు చేస్తోంది.

# శ్రీలీలకు పోటీ ఇస్తున్న సయీ




రామ్ పోతినేని, బోయపాటి కాంబినేషన్ లో వస్తున్న సినిమా స్కంద. ఈ సినిమాలో రామ్ సరసన శ్రీలీల హీరోయిన్ గా నటిస్తోందన్న విషయం తెలిసందే. ఈ మూవీ రిలీజ్ డేట్ దగ్గరపడటంతో, ప్రీ రిలీజ్ ఈవెంట్ చేశారు. ఆ ఈవెంట్ శ్రీలల కాదు, మరో బ్యూటీ హైలెట్ గా నిలిచింది. తనే సయీ మంజ్రేకర్. ఇప్పటి వరకు శ్రీలీల మాత్రమే హీరోయిన్ అని అందరూ అనుకున్నారు. కానీ, ఈ బ్యూటీ సెకండ్ హీరోయిన్ గా నటిస్తోందన్న విషయం తెలిసింది. బోయపాటి సినిమాల్లో ఇద్దరు హీరోయిన్లు కామన్ గా ఉంటారు. మామూలుగా అయితే, మాస్, యాక్షన్ మూవీల్లో హీరోయిన్లకు పెద్దగా స్కోప్ ఉండదు. కానీ, బోయపాటి మూవీల్లో హీరోయిన్ల చుట్టూనే కథ తిరగడం లేదంటే, ఇంకేవిధంగా అయినా సరే, వారికీ ప్రాధాన్యత ఉంటుంది. ఇప్పుడు ఈ మూవీలోనూ శ్రీలీలతో పాటు సయీ మంజ్రేకర్ కి కూడా మంచి ప్రాధాన్యత ఉన్న పాత్ర దక్కినట్లు తెలుస్తోంది. చూడగానే అందంగా ఉంది, ఇదే మొదటి సినిమానా అనుకుంటే మీరు పొరపాటు పడినట్లే. ఈ క్యూటీ టాలీవుడ్ లో ఎప్పుడో అరంగేట్రం చేసింది. దర్శకుడు, నటుడు, నిర్మాత, రైటర్ మహేష్ మంజ్రేకర్ కూతురే సయీ మంజ్రేకర్. 'దబాంగ్3' చిత్రంతో హీరోయిన్గా ఎంట్రీ ఇచ్చిన ఆమె 'గని' సినిమాతో తెలుగులోకి రంగ ప్రవేశం చేసింది. కానీ, గని మూవీ హిట్ కాకపోవడంతో వెంటనే ఎవరూ గుర్తించలేదు. ఇక, స్కంద తర్వాత సయీ కి ఆఫర్లు క్యూ కట్టే అవకాశం లేకపోలేదు. ఇక, నిన్నటి ఈ వెంట్ లోనూ సయీ అందానికి అందరూ ఫిదా అయిపోయారు. లేత నీలిరంగు లెహంగాలో కనిపించింది. సింపుల్ మేకప్ లో అదరహో అనిపించింది. ఆ లెహంగా వోణిలో నుంచి తన నడుమ్ము అందాలు కనిపించీ, కనిపించనట్లుగా చూపించి కుర్రాళ్ల మనసు దోచేసింది. సోషల్ మీడియాలోనూ చురుకగా ఉంటూ, అభిమానులకు చేరవయ్యేందుకు నయీ మంచి ప్రయత్నాలే చేస్తోంది. గ్లామర్ విషయంలో, ముఖ్యంగా అందాలు వెదజల్లడంలో ఎలాంటి మొహమాటం చూపించని సయీ కి మంజ్రేకర్ కి స్కంద మూవీ ఎంత వరకు ఉపయోగపడుతుందో చూడాలి. ఈ సినిమా సెప్టెంబర్ 15వ తేదీన వినాయక చవితి పండగ సందర్భంగా విడుదలకు సిద్ధమౌతోంది. నిన్న ట్రైలర్ విడుదల చేయగా, రామ్ ఫ్యాన్స్ కి విపరీతంగా నచ్చేస్తోంది.

# ఉత్తమ నటుడిగా మూడో వాడినో..నాలుగో వాడినో అనుకున్నా!



తెలుగు చలన చిత్ర పరిశ్రమలో జాతీయ ఉత్తమ నటుడు అవార్డు అందుకున్న మొట్ట మొదటి నటుడిగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. ఇంతవరకూ ఏ తెలుగు నటుడు ఉత్తమ నటుడిగా కోటాలో జాతీయ అవార్డు సొంతం చేసుకుంది లేదు. ఎంతో మంది నట దిగ్గజాలు పరిశ్రమలో ఉన్నా! వాళ్లెవరికీ రానీ అవకాశం స్టైలిష్ స్టార్ కి వచ్చింది. ఆ రకంగా అల్లు అర్జున్ ఎంతటి అదృష్ట వంతుడో కళ్ల ముందు కనిపిస్తుంది. 'పుష్ప' సినిమాలో తాను పోషించిన పుష్పరాజ్ పాత్రకు గానూ ఈ అరుదైన గౌరవం దక్కింది. దీంతో మరో సారి తెలుగు సినిమా సత్తా ఏంటి? అన్నది పాన్ ఇండియాలో మళ్లీ మారు మ్రోగింది. ఇప్పటివరకూ జాతీయ ఉత్తమ నటుడి అవార్డులంటే ఎక్కువగా హిందీ నటులే కనిపించేవారు. ఆ తర్వాత ఇరత పరిశ్రమలకు చెందిన నటులుండేవారు. కానీ 69 వ జాతీయ అవార్డుల వేడుక తెలుగు సినిమా పండుగలా నిలిచింది బన్నీ సహా 'ఆర్ ఆర్ ఆర్' లాంటి సినిమాకు జాతీయ అవార్డుల రావడంతో! పాన్ ఇండియాలో టాలీవుడ్ సత్తా చాటి నట్లు అయింది. మరి ఇలా అవార్డు సాధించిడం పట్ల బన్నీ ఎలా ఫీలవుతున్నాడో? తెలిస్తే షాక్ అవుతారు. ఆయన మాటలు అంతటి ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి. 'తొలి పురస్కారం నేను సాధించానని తెలిసినప్పుడు ఎంత ఆనందం కలిగిందో అంతే షాక్ అయ్యాను కూడా. ఇంతకు ముందు ఉత్తమ నటుడు అవార్డులు వచ్చి ఉంటాయి. ఈ లిస్ట్ లో మూడోవాడినో..నాలుగో వాడిని అయి ఉంటాను అనుకున్నాను. ఇలా మొదటి వాడిని నేను అవుతా అని అస్సలు ఊహించలేదు. ఆవిషయం తెలిసి చాలా ఆశ్చర్యానికి గురయ్యాను. నేనేదో మిగతా వాళ్లకంటే గొప్ప అని కాదు. మన పరిశ్రమలో ఎంతో మంది గొప్ప గొప్ప నటులున్నారు. కానీ ఎందుకనో కుదరలేదు. ఆ పరిస్థితులు..సమయం ఎలాంటిదో తెలియదు కదా' అని అన్నారు.

# ఓటిటిలో స్టార్టైన "బ్రో" హవా.!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మరియు తన మెగా మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ కాంబినేషన్ లో లేటెస్ట్ గా వచ్చిన ఇంట్రెస్టింగ్ మల్టీ స్టారర్ చిత్రం "బ్రో ది అవతార్" కోసం అందరికీ తెలిసిందే. మరి దర్శకుడు సముద్రఖని తెరకెక్కించిన ఈ చిత్రం డీసెంట్ హిట్ కాగా సినిమా రిలీజ్ అయ్యిన నెల రోజుల్లోపే ఓటిటి లో అయితే వచ్చేసింది. తెలుగు రీసెంట్ గానే దిగ్గజ స్ట్రీమింగ్ యాప్ నెట్ ఫ్లిక్స్ లో రిలీజ్ కి వచ్చిన ఈ చిత్రం ఇప్పుడు ఈ కొన్ని రోజుల్లోనే నెట్ ఫ్లిక్స్ ఆల్ ఇండియా నెంబర్ 1 ట్రెండింగ్లో అయితే నిలిచింది. దీనితో ఓటిటి లో కూడా ఈ చిత్రం హవా స్టార్ట్ అయ్యింది అని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందించగా కేతిక శర్మ హీరోయిన్ గా నటించింది. అలాగే త్రివిక్రమ్ మాటలు స్క్రీన్ ప్లే అందించగా నెట్ ఫ్లిక్స్ లో ఈ చిత్రం పాన్ ఇండియా భాషల్లో స్ట్రీమింగ్ అవుతుంది..






Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.